శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వామి వారి సంక్షిప్త జీవిత చరిత్ర

(సియా రఘువరదాసు 1914-1975)



సంకలనకర్త

ప్రొఫెసర్ ఘనకోట వేంకటశాస్త్రి


హరేరామ హరేకృష్ణ
శ్రీశ్రీశ్రీ అవధూతేంద్ర సరస్వతి స్వామిజి

శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీరామ జయరామ జయజయ రామ

శ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వామి వారి సంక్షిప్త జీవిత చరిత్ర

(సియా రఘువరదాసు 1914-1975)

హరే
రామ
హరే
రామ
రామ
రామ
హరే
హరే



హరే
కృష్ణ
హరే
కృష్ణ
కృష్ణ
కృష్ణ
హరే
హరే

సంకలనకర్త

శ్రీ యాయవరంజ్యోతిష్యుల కె. చంద్రశేఖర్ గారి ఆశీస్సులతో...

ప్రొఫెసర్ ఘనకోట వేంకటశాస్త్రి

ప్రచురణ కర్తల విజ్ఞప్తి

ఈ తరము యువతీ యువకులందరు యీ చిన్ని పొత్తమును చదివి ఇతరులకు వినిపించి కృతార్థులగుదురు గాక యని మనసార విశ్వసించుచున్నాము.

॥ నిరంతరమ్ మంగళమాతనోత్ ॥

First Edition: May 2013

Copies : 2000

For Copies:

SRI KRISHNASHRAMAM
Village : Aushapur
(on Warangal Highway Road)
Mandal : Ghatkesar,
Hyderabad - 501 301
Ph: 92478 29888

GAURANGA NILAYAM
2-7-1426, Main Road,
Waddepally - 506 370
Hanamkonda, Warangal
Ph: 0870-2457984
E mail: ghanarao@yahoo.com.

K. CHANDRA SEKHAR
Plot No.40, Gayatri Nagar,
SR Nagar Post,
Hyderabad - 038
Ph: 040-23735008,
Cell: 9491398408

DTP & Printed at:
Bhandari Arts 'N' Printers
Gandhi Nagar, Hyderabad - 80.
Cell : 99634 80837

ప్రతులకై:

శ్రీకృష్ణాశ్రమము
గ్రా॥ అవుషాపూర్
(వరంగల్ హైవే రోడ్ పైన)
మం॥ ఘట్‌కేసర్,
హైదరాబాదు-501301
సెల్: 92478 29888

గౌరాంగ నిలయము
2-7-1426, మెయిన్‌రోడ్,
వడ్డేపల్లి, హనుమకొండ
వరంగల్లు- 506 370
ఫోన్: 0870-2457984

కె. చంద్రశేఖర్
ప్లాట్ నెం. 40, గాయత్రీనగర్,
సంజీవరెడ్డి నగర్ పోస్టు
హైదరాబాద్- 500 038.
ఫోన్: 040-23735008
సెల్: 9491398408

డి.టి.పి & ముద్రణ:
భండారీ ఆర్ట్స్ 'ఎన్' ప్రింటర్స్
గాంధీనగర్, హైదరాబాద్ - 80.
సెల్: 9963480837

Price (మూల్యము): రూ॥ 20/-

స్వామివారి 3 భజన సీడిలతో సహా: రూ॥ 150/-

శ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వామి వారి
సంక్షిప్త జీవిత చరిత్ర
(సియా రఘువరదాసు 1914-1975)

"కలౌ సంకీర్తనాత్ముక్తిః" కలియుగంలో సంకీర్తనచేతనే ముక్తి లభిస్తుందని మన శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. కృతయుగంలో ధ్యానం, త్రేతాయుగంలో యజ్ఞం, ద్వాపరయుగంలో అర్చన వలన లభించే ముక్తి కలియుగంలో సులభతరమైన నామసంకీర్తన చేతనే లభిస్తుంది. భక్తియోగంలో పండిన మహాత్ములు ఈ నామసంకీర్తన పద్ధతిని ప్రచారం చేశారు. ఆంధ్రదేశంలో అన్నమాచార్యులాదిగా భద్రాచలరామదాసు, నారాయణ తీర్థులు, త్యాగరాజు, క్షేత్రయ్య మొదలగు ఎందరో మహాత్ములు భగవన్నామ సంకీర్తన చేసి, చేయించి ప్రజలను ముక్తి మార్గాన నడిపించినారు. అట్టి ముక్తిపథ నిర్దేశకులలో 20వ శతాబ్దంలో అగ్రగామిగా నిల్చిన మహానుభావుడు శ్రీ సియా రఘువరదాసుగారు.

పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి గ్రామంలో హరితసగోత్రులు పెమ్మరాజు హనుమానులు పల్లాలమ్మ అనే నియోగిదంపతులుండేవారు. ఒక రోజు పల్లాలమ్మ అడవికొలను గ్రామంలో కల జనార్ధనస్వామి ఆలయానికి పోయినది. ఆలయ ప్రదక్షిణం చేయుచుండగా అక్కడే ఒక మగ బిడ్డను ప్రసవించినది. అది శా.శ. ౧౮౩౬ ఆనందనామ సంవత్సరం మార్గశిర శుద్ధ ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) శనివారం ఉదయం (28-11-1914) 6.30 గంటల సమయం. ఆ శిశువే మన స్వామీజీ 11వ నాడు జాతకర్మాదులు చేయించి ఆ శిశువుకు విశ్వేశ్వరరావు అని నామకరణం చేసినారు. విశ్వేశ్వరరావు ప్రాథమిక విద్యాభ్యాస కాలంలో 7వ యేట ఉపనయనం జరిగినది. ఆ యేడే దురదృష్టవశాత్తు తండ్రి హనుమానులు స్వర్గస్థులైనారు. భగవదనుగ్రహంతో విశ్వేశ్వరరావుకు కిన్నరకంఠమబ్బినది. గ్రామంలోని పిన్నలు పెద్దలు విశ్వేశ్వరరావు చేత పాటలు పద్యాలు పాడించి వింటూ తన్మయులయ్యే వారు. మెచ్చుకోలు మాటలు చెప్పేవారు. ఆ మాటలతో భుక్తి గడువదు గదా! కటిక బీదరికం అనుభవించారు. భగవంతుడిచ్చిన కంఠమాధుర్యంతో ఇహపరములు రెండూ సాధించవచ్చునని

మరికొంత సంగీతసాధన చేసి ఆనాడు బహుళాదరం పొందుతున్న నాటకరంగంలో ప్రవేశించినారు. వివిధ పాత్రల్లో ఆయన పాటలు పద్యాలు పాడుతుంటే ప్రేక్షకులు ఉఖ్యూతలూగేవారు. ఆయన కీర్తి నలుదెసల వ్యాపించినది. కీర్తితోపాటు ధనం అనేక స్వర్ణపతకాలు గెలుచుకున్న ఆ గానగంధర్వునికి సంగీతసాధన చేసి గొప్పవాడై తల్లిని సుఖపెట్టవలెననే కోరిక ప్రబలమైనది. ఇది ఆయన జీవితంలో ఒక పెద్ద మలుపు.

హిందూస్తానీ సంగీతంలో గ్వాలియర్ ఘరానా విశిష్టమైనది. విశ్వేశ్వరరావు గ్వాలియర్ మహారాజువారి సంగీత కళాశాలలో చేరి హిందూస్తానీ సంగీతం 7 ఏండ్ల విద్య మూడేండ్లలో ముగించినారు. ఆయన పాడుతుంటే ఆ కంఠ మాధుర్యానికి రాజకుటుంబీకులు, సంగీత విద్వాంసులు, సంగీత ప్రియులందరూ అబ్బురపడేవారు. విశ్వేశ్వరరావుకు బాల్యం నుండే రామభక్తి మెండు. తన సంగీతమాధుర్యానికి భగవన్నామం జోడించి నామగానామృతంతో ఆశేషప్రజానీకాన్ని అలరించినారు. ఆయన గొంతెత్తి రామనామ గానం చేస్తుంటే ఆ ప్రదేశం అయోధ్యగా పులకరించేది. ఆయన గ్వాలియర్ వాసులకు గౌరవ భాజనులై తల్లిగారిని చూడటానికి అత్తిలికి వెళ్ళినారు. గ్రామం ప్రవేశించకముందే కాలువగట్టున తన నెరిగినవారు పల్లాలమ్మ గారు పరమపదించిన వార్త చెప్పినారు. ఏ తల్లి సుఖం కోసం తాను ఇంత విద్య సాధించినాడో ఆమె పోయిన సంగతి విని నిట్టనిలువున కూలిపోయి ఆ కాలువగట్టుననే బోరుబోరున విలపించి తల్లికి జలతర్పణం విడిచి గ్రామం ప్రవేశించకుండా తిరుగు ప్రయాణమైనారు.

ఇది భగవత్సంకల్పమనీ విశ్వేశ్వరరావు కాలినడకన బయలుదేరి అయోధ్య చేరినారు. ఆ పవిత్ర క్షేత్రం మెట్టగనే ఆయన తనువు పులకించినది. భక్తిగానగంగలుప్పొంగినవి. సరయూనదీ తీర సైకతాల్లో కూర్చుండి విశ్వేశ్వరరావు రామనామ సంకీర్తనం చేస్తుంటే ప్రకృతి పరవశించినది, కాసేపు సరయూ ప్రవాహం నిలచినట్లనిపించినది. తైర్థికులు మైమరచినారు. ఈ వార్త అయోధ్య అంతట ప్రాకినది. విశ్వేశ్వరరావు అయోధ్య పరిక్రమ చేస్తూ వీధులు తిరుగుతూ పాడుతుంటే అక్కడి సాధుసన్న్యాసులు మండలేశ్వరులు వీధుల్లోకి వచ్చి నిలుచుండి, ఆయన వెంటనడచి, తామూ పాడినారు. అయోధ్యా వాసి శ్రీరామసాక్షాత్కారం పొందిన జానకీవల్లభ శరణ్ మహారాజ్ విశ్వేశ్వరరావు రామనామ గానం విని తన్మయుడై తమ ఆశ్రమానికి

తీసికొని వెళ్ళినారు. అంతటి మహానుభావుని వద్ద మంత్రదీక్ష తీసుకుంటే బాగుంటుందని విశ్వేశ్వరరావుకు కోరిక కలిగింది. మహారాజ్‌కు కూడా అంతటి భక్తునికి దీక్ష ఇవ్వటం బాగుంటుందని సంకల్పం కలిగింది. ఇరువురి మనసు లొకటైనవి. తత్ఫలితంగా మహారాజ్ విశ్వేశ్వరరావుకు రామత్రయోదశాక్షరీ మంత్రము, వైష్ణవదీక్ష, సియా రఘువరదాస్ అనే దీక్షానామం అనుగ్రహించినారు. దీక్షితులైన మిగతా శిష్యులు తమకు తోచిన గురుదక్షిణ సమర్పించి పోతుంటే రఘువరదాసు అవనతముఖులై తమ వద్ద దక్షిణగా ఇచ్చుకోవటానికి ఏమీ లేదనీ తాము అకించనులమనీ మనవి చేసినారు. మహారాజ్‌గారు తనకు ధనం అక్కరలేదనీ ఇంకేమైనా కోరుతాను ఇస్తావా అంటే ఇస్తామన్నారు రఘువరదాసు. ఐతే కమండలంలో సరయుజలాలు తెమ్మన్నారు. రఘువరదాసు కమండంలో సరయూతీర్థం తెచ్చినారు. గురువుగారు "నీకున్న సంగీత విద్య పాటకచ్చేరీలకు నాటకాలకూ వినోదాలకూ వినియోగించకుండా భగవన్నామ సంకీర్తనకై వినియోగం చేస్తానని నా చేతిలో నీళ్ళు పోయు" మన్నారు. రఘువరదాసు పులకించిన మేనుతో గద్గదకంఠంతో అట్లాగే చేస్తానని ప్రమాణపూర్వకంగా గురుదేవుల చేతిలో నీళ్ళు విడిచినారు. గురుదక్షిణ సమర్పణం జరిగిపోయింది. సియా రఘువరదాసు గారు గురువుల సేవచేస్తూ అయోధ్య వాసులకు రామనామ గానామృతం పంచుతూ కొంతకాలం ఉన్నారు.

గురువులు గోలోకవాసులైన తరువాత గురుబంధువులు కొందరి వెంట దాసుగారు గంగాతీరానికి వెళ్ళి అక్కడ చాలా గ్రామాల్లో హరినామ సంకీర్తనం చేసినారు. ఒకనాడు సాయం సమయాన ఏకాకిగా గంగాతీరాన నడుస్తుంటే ఒక భయంకరమైన మొసలి నోరు తెరచుకొని తనకాలు పట్టుకోనుండగా, సియా రఘువరదాసు **'శ్రీరాం పాహి'** అని గట్టిగా అరిచినారు. వెంటనే ఒక మహనీయుడు ప్రత్యక్షమై చేయిపట్టి లాగి దూరం విసరినాడు. రఘువరదాసు గండం గడిచింది. గంగాతీర గ్రామాల్లో దాసుగారు హరికీర్తనం చేస్తుంటే వారికి ప్రతిచోట బ్రహ్మరథం పట్టినారు. వేలకొలది భక్తులు వారి వెంట నామం చేస్తూ తిరుగసాగారు.

సియా రఘువరదాసుగారు గురుబంధువులతో కలిసి బృందావనం చేరినారు. అది బ్రహ్మమయమైన ప్రేమభూమి. అక్కడి ఆవులు కామధేనువులు; అక్కడి వృక్షాలు మహాత్ములు, లతల రూపంలో గోపికలు, లతలల్లుకొన్న

తరువుల రూపంలో శ్యామసుందరుడు, యమునానది నలుపు ఇసుక **శ్రీకృష్ణుడు**, తెలుపు ఇసుక **రాధారాణి**, ఆత్మానుసంధానం చేసుకునేవారికి అక్కడి శ్రీకృష్ణ పరమాత్ముని వేణునాదం వినిపిస్తుంటుంది. సియా రఘువరదాసు బాంకేబిహారీ మందిరంలో సంకీర్తనం చేస్తుంటే కాలమే స్తంభించి పోయినట్లనిపించింది. ప్రతిదినం అక్కడ దాసు గారి సంకీర్తన జరుగుతుండేది. ఒకనాడు యోగిపుంగవులు, నైష్టిక బ్రహ్మచారి, తపోనిష్ఠా గరిష్ఠులు, అపర వ్యాసావతారులు ప్రభుదత్త బ్రహ్మచారీ మహారాజ్ దాసుగారి నామసంకీర్తనం విని మైమరచి కొంతసేపటికి తేరుకొని తమ బృందావనం ఆశ్రమానికి తీసుకుపోయి తగిన మర్యాదలు చేసి వారి పుట్టుపూర్వములడిగి ప్రయాగలో ఉన్న తమ ఆశ్రమంలో ఉంటూ నిత్యం సంకీర్తన చేయవలసిందిగా కోరినారు. సియా రఘువరదాసుగారందుకు అంగీకరించినారు. దాసుగారు వారివెంట ప్రయాగ ఆశ్రమానికి పోయినారు. అక్కడ ప్రభుదత్త బ్రహ్మచారిగారిదొక విశిష్టమైన ఆశ్రమం. ఆశ్రమం సంకీర్తన భవనంలో దాసుగారి సంకీర్తనం నిత్యము జరిగేది. ఆశ్రమవాసులందరూ అచట చేరేవారు. క్రమంగా దాసుగారి బాధ్యతలు పెరిగినవి. నూరుమంది విద్యార్థులు వేదపాఠశాలలో ఉండేవారు. వారి భోజన వసతులు, అతిథి అభ్యాగతుల సౌకర్యాలు, ఆర్థిక వ్యవహారాలు చూచే భారం కూడా దాసుగారిపై పడింది. దాసుగారి శ్రద్ధకు వ్యవహారశైలికి బ్రహ్మచారి గారు ప్రసన్నులైనారు. ఆయన దాసు గారిని ఆత్మీయులుగా సంభావించేవారు.

బ్రహ్మచారిగారి ప్రయాగ (ఝూసీ) ఆశ్రమానికి సోమనాథ్ నుండి వచ్చిన సర్కారీ స్వామీ మహారాజ్ దాసుగారికి ఆశ్రమంతో ఏర్పడుతున్న బంధాన్ని గమనించినారు. ఆయన దాసుగారితో నీవంటివానికి ఈ ఆశ్రమంలో ఉండటం విద్యార్థులతో ప్రేమబంధాలు పెంచుకోవటం ఉచితం కాదని హెచ్చరించినారు. గుంటూరు శ్రీరామనామక్షేత్రంలో జరిగే రామకోటి ఉత్సవాలకు 1947లో ప్రభుదత్త బ్రహ్మచారి గారిని శ్రీరాగం ఆంజనేయులు పొన్నాల లక్ష్మీనర్సింహం ప్రభృతులు ఆహ్వానింపవచ్చినారు. మరల 12-12-1948 నాడు ఆంధ్రదేశానికి బ్రహ్మచారి గారు, రఘువరదాస్ గారు వచ్చినారు. బ్రహ్మచారి గారు వ్రాసిన భాగవత కథలను తెలుగులోనికి బుద్ధామ్‌వాసులు శ్రీరాంశరణ్ (కుందుర్తి నరసయ్య) గారు అనువదించినారు.

బ్రహ్మచారి గారు బుద్ధాంను నామప్రయాగ అన్నారు. దాసుగారికి శ్రీరాంశరణ్ గారితో అప్పుడేర్పడిన పరిచయం స్నేహంగా మారినది. శ్రీరాంశరణ్ గారు ప్రభుదత్త బ్రహ్మచారి గారితో రఘువరదాసును ఆంధ్రదేశంలో ఉండిపోవడానికి అనుమతి ఇవ్వమని ప్రార్థించినారు. దాసు గారిని ఆంధ్రదేశానికి అప్పగించటం ఇష్టం లేకపోయినా ఆయన లేని వెలితి తమ ఆశ్రమానికి కలుగకుండా ఉండవలెనని బ్రహ్మచారిగారు ఆరునెలలు మీతో ఉంటారు, ఆరు నెలలు మాతో ఉంటారని మాటతీసుకొని ప్రయాగకు వెళ్ళిపోయినారు. బ్రహ్మచారిగారు వెళ్ళిపోయిన తరువాత దాసుగారు శ్రీరాంశరణ్ గారితో ఉన్నారు. దాసుగారి మొదటి సంకీర్తన సప్తాహం బుద్ధాంలోనే జరిగింది. శ్రీరాంశరణ్ గారు దాసు గారు ఇరువురు కలసి ఆంధ్రదేశం నలూమూలల పర్యటించి కొన్నివేల నామసప్తాహాలు చేసినారు. శ్రీ దాసుగారి నామ సంకీర్తనం ఎంత మధురంగా ఉండేదో శ్రీరాంశరణ్ గారి నామమహిమా ప్రచారం అంత అద్భుతంగా ఉండేది. ఈ ఇరువురు మహాత్ములు ఆంధ్రదేశాన్ని 'రామాయణం'గా మలచినారు.

దాసుగారికి ఎందరో శిష్యులైనారు. దాసుగారు ఒక చాతుర్మాస్యం కోసం గుంటూరు రామనామక్షేత్రంలో ఉండినారు. ఆ నాల్గు నెలలు మౌనవ్రతం పట్టినారు. ప్రతిదినం మూడిండ్లలో మధుకరం తెచ్చుకొని ఒక్కపూటే భిక్ష చేసేవారు. ఇట్లా రెండు నెలలు బాగా గడిచినవి. తరువాత వారికి ఆరోగ్యం చెడిపోయినది. ఎవరో గిట్టనివారు దాసు గారి పేరు ప్రతిష్ఠలకు అసూయ చెంది చక్కెరపొడిలో విషం కలిపి ఔషధంగా ఇచ్చినారు. దాసుగారొక్క పొట్లం మందు సేవించి మిగతా పొట్లాలు మరునాటికని ఓరకుంచినారు. కాసేపటికి విషప్రభావం చేత మరణయాతన ప్రారంభమైనది. స్పృహ కోల్పోయినారు. పిల్లి కూడ దూరలేని ఆ గదిలోనికి ఒక పెద్ద కోతి వచ్చి ఓరకుంచిన మిగతా మందుపొట్లాలు చింపి చిందరవందరచేసి పోయినది. లేవలేని స్థితిలో ఉన్న దాసుగారు ఆ కోతిని చూచినారు. కోలుకున్న తరువాత తులసీరామాయణం 'రామచక్రం'లో చూచి మరణగండం శ్రీరాముని కృప వలన తొలగిపోయినట్లుగా తెలుసుకున్నారు. కొలదికాలం తరువాత విషమిచ్చిన ఆ వ్యక్తి వచ్చి క్షమార్పణం కోరి తనకు శిక్ష విధించవలసిందిగా ప్రార్థిస్తే శ్రీ దాసుగారు **"భగవన్నామం చేసుకోండి"** అన్నారు. ఆ వ్యక్తిపై ఈషణ్మాత్రం కోసం ప్రతీకారం ప్రకటించలేదు.

దాసుగారు అప్పికట్లలో సప్తాహం జరిపిననాటి నుండి (1948) హైమవతి అనే వితంతువు శ్రీవారి హరినామసంకీర్తనకు లోనై శ్రీవారి జీవితాంతం వారి సేవలో నిలిచిపోయింది. దాసుగారి అరుణాచల ప్రదక్షిణములలోను, హైదరాబాదులో గడపిన చివరి యాత్రలోను ఆమె దాసుగారికి సేవలు చేసినది. ఈనాటికి వార్షికారాధనలకు హైదరాబాదుకు వస్తున్నది. ఈ మధ్యనే ఆవిడ గతించింది.

సియా రఘువరదాసు గారు చిన్నప్పటి నుండి మనస్సన్యాసి. ఆయనకు సంసార బంధనలో చిక్కుకోవటం గాని, ఏదైనా సంస్థలో చేరి సేవపేరుతో పేరు ప్రతిష్ఠలు సంపాదించడం కాని ఇష్టం లేదు. ఆయన త్రికరణశుద్ధిగా భగవదంకితులైన మహాత్ములు. కనుక లాంచనపూర్తికై జయసంవత్సరం దత్తజయంతినాడు (10-12-1954) విజయవాడలో ఉండే శ్రీసదాశివేంద్ర సరస్వతీస్వాముల వద్ద మట్టిపూడిలో సన్న్యాసం, **అవధూతేంద్ర సరస్వతీ స్వామి దీక్షానామం** గ్రహించినారు. శ్రీవారు తురీయాశ్రమం తీసుకున్నప్పుడు ప్రభుదత్త బ్రహ్మచారి, బెంగాలీ శ్రీసీతారామ ఓంకారనాథ్ మహారాజ్, హోషంగాబాదు హరేరామ మహారాజ్, బుద్ధాం శ్రీరామశరణ్, శృంగేరీ పుష్పగిరి పీఠాధిపతులుండినారు. మట్టిపూడిలో శ్రీవారు నామసప్తాహం చేసినారు. దాసు గారు అయోధ్య శ్రీజానకీవల్లభశరణ్ మహారాజ్‌ల నామంతో పాటు శ్రీసదాశివేంద్ర సరస్వతీస్వాముల నామం కూడా సర్వకాల సర్వావస్థల్లో స్మరిస్తుండేవారు. వారి గురుభక్తి అటువంటిది. సన్న్యాసం తీసుకొని దాసు గారు ఆంధ్రదేశం విడిచి హిమాలయాలకు వెళ్ళిపోతారేమో అని భక్తులు విలపించినారు. కాని శ్రీవారు నేనెక్కడికీపోను మీతోనే ఉంటాను అని ఆనాటి రాత్రి 7 గం॥ల నుండి 12 గం॥ల దాకా నామసంకీర్తనంతో పాటు నృత్యం చేస్తూ అందరినీ ఆనంద పరిచినారు. ఆరు నెలల తరువాత ప్రభుదత్త బ్రహ్మచారి గారి కోరికపై శ్రీవారు 20 మంది భక్తులను తోడు తీసుకొని ప్రయాగ ఆశ్రమంలో కొంత కాలం వుండి వచ్చినారు.

సియా రఘువరదాసు గారు ఆంధ్రదేశం వివిధ ప్రాంతాల్లో నామ సప్తాహాలు చేస్తుండగా జిల్లెళ్ళమూడి అమ్మభక్తుడు నూతులపాడువాసి కొణికి వెంకటరామయ్య 1957 సంవత్సరం చీరాలలో శ్రీవారిని దర్శించి తమ గ్రామంలో శివనామసప్తాహం చేయవలసిందిగా కోరినారు. స్వామివారు

వెంకటరామయ్య కోరికను మన్నించి శివనామసప్తాహం చేసినారు. వచ్చిన భక్తులకు భోజన వసతి సౌకర్యములు ఏర్పాటైనవి. దాసుగారి నామసంకీర్తనం వినటానికి మాతృశ్రీ జిల్లేళ్ళమూడి అమ్మగారు కూడా వచ్చి నూతలపాడులో ఉండటం విశేషం. అమ్మగారి కోరికపై దాసు గారు జిల్లేళ్ళమూడిలో రెండు సప్తాహాలు చేసినారు. స్వామివారు కొంతకాలం అరుణాచలంలో ఉండి అరుణాచలేశ్వరుని స్మరణధ్యానం చేసినారు. తమ ఆరోగ్యం సరిగా లేకున్నా డాక్టర్లు వలదన్నా శ్రీవారు 99 గిరిప్రదక్షిణలు ఒక అంగ ప్రదక్షిణం చేసినారు, వారి దీక్ష అంత బలీయమైనది. స్వామీజీ 'శ్రీహరి కిషన్ లడ్డ' అనే డోర్నకల్ గ్రామనివాసికి Reply paid XXX Telegram వెంటనె రావలెనని పంపినారు. ఆ భక్తుడు వెంటనే ప్రయాణమై ఏదో విధముగా మరునాడు అరుణాచలం చేరి స్వామీజీని కలసి సందర్భమేమని అడిగినారు. స్వామీజీ 'మీరు రాత్రి నిద్రలేక ప్రయాణ బడలికలోనున్నారు. స్నానము చేసి భిక్ష తీసికొని విశ్రమించండి, తరువాత విషయము చెబుతానన్నారు. తదుపరి ఏమీ లేదు మీ కార్యమైపోయినది. తిరిగి వెళ్ళవచ్చునన్నారు. అతనికి ఏదో అయోమయముగా నున్నది. మరునాడు బయలుదేరి ఇంటికి చేరుకొన్నారు. పరివారమంతా భయకంపితులై యున్నారు. స్వామివారు మనకు మహదుపకారము చేసినారు. లేనిచో మీరు జైలు పాలై యుండేవారు అని తొలగిన ఆపద గురించి తెలిపినారు. ఇన్‌కమ్ ట్యాక్స్‌వారు రెయిడ్ చేసి ఇతను వడ్డీ వ్యాపారములో దొంగ లెక్కలు వ్రాసి ఆదాయపు పన్ను చెల్లించకుండా నున్నందున శిక్షించదానికి వచ్చినారు. కాని దైవ వశాత్తున వారికేమి ఆధారము కానక నోటీసు రద్దు చేసి వెళ్ళినారు. ఈ విధముగా స్వామీజీ భక్తులను రక్షించి వారిని ధర్మమార్గ మాచరించేలాగా చేసేవారు. ఇంతలో ప్రభుదత్త బ్రహ్మచారి గారి ఉత్తరము వచ్చినది. శ్రీవారు బృందావనం పోయి అక్కడ 15 దినములుండి ఆంధ్రదేశానికి తిరిగి వచ్చినారు.

దాసుగారి సప్తాహ సంకల్పానికి ఒక ప్రత్యేకత ఉండేది. ఏదైనా ఒక దివ్యక్షేత్రంలో సప్తాహం చేయవలెననుకొని శిష్యులతో శ్రీవారు ఆ క్షేత్రానికి పోయేవారు. వారి శిష్యులు అక్కడికి చేరుకునేవారు. అనుకోకుండా స్థానికులు ఇంతమందికి వసతి భోజనాలు ఏర్పాటు చేయటం వింతగా ఉండేది. ఇది భగవదనుగ్రహం, శ్రీవారి నామగానమహిమ. దాసుగారు 26-1-1975

నాడు భద్రాచలంలోను ఆ సంవత్సరమే మార్చి నెలలో శ్రీశైలంలోను భగవన్నామ సంకీర్తన మాధుర్యాన్ని పంచినారు. దాసుగారు ఒంగోలులో జరిపిన సప్తాహాలు ఈనాటికీ అక్కడి ప్రజలు స్మరిస్తుంటారు. అప్పుడు దాసుగారు కొంతకాలం భీమరాజు నరసింహారావు ఇంట్లో, కొంతకాలం, మైనంపాటి లక్ష్మీనరసింహారావు ఇంట్లో ఉంటూ బండ్ల మిట్టలో సప్తాహము చేసినారు. సప్తాహాల్లో శ్రీరామాయణగాథలోని కొన్ని పాత్రల వేషాలు వేసి శ్రీ పద్యాల వెంకటేశ్వరులు, శ్రీరామ్ గారు నయనానందం కలిగించినారు. దాసుగారి గానమాధుర్యానికి భక్తి తత్పరతకు ప్రభావితురాలైన త్రోవగుంట రమణమ్మ ఒక ఆశ్రమం కట్టించి అందులో ఉండవలసిందిగా శ్రీవారిని ప్రార్థించినది. శ్రీరఘువరదాసు గారు అనికేతనులు, తమకంటూ ఎక్కడా ఒక నిర్ణీత స్థలం ఏర్పాటు చేసుకున్నవారు కాదు. భారతదేశంలోని ఆశ్రమాలన్నీ నావే. నామప్రచారం చేయటానికి అంతటా తిరుగుతుంటాను. నామప్రచారం చేస్తూ వాసుదేవునిలో లీనమౌతాను అన్నారు. అంతటి పరమవైరాగ్యమూర్తి సియా రఘువరదాసు గారు.

సియా రఘువరదాసు గారు అవధూతేంద్ర సరస్వతీస్వామిగా దీక్షితులైన తరువాత కొంత కాలానికి దండకమండలాలు, అటు తరువాత కొంతకాలానికి కౌపీనం కూడా విసర్జించి అవధూత స్థితిలో ఏకాంత ప్రదేశాల్లో కూర్చుండేవారు. దిగంబరిగానే పర్యటించేవారు. అవధూతస్థితిలో [illegible] పాడుబడిన గుళ్ళలోను రాత్రులు స్కూళ్ళ వరండాల్లోను ఒక బొంత[illegible] పడుకునేవారు. రెండు మూడు దినాలకొకసారి ఏదో గ్రామంలోనికి పోయి భిక్ష చేసేవారు. ఎవరైనా అన్నం పెడితే కరతలభిక్ష చేసేవారు. ఒకనాడొక గృహిణి "మీరు చూడబోతే బ్రాహ్మణులవలె ఉన్నారు. మేము శూద్రులమంటూ జొన్నన్నం కారప్పొడి కలిపి పెడితే మూడు ముద్దలు తినిపోయినారు. ఒకసారి శ్రీవారు కృష్ణా బారేజీపై పోతుంటే గుర్తించిన భక్తులు వారిని కొండ మీదికి తీసుకుపోయి మల్లికార్జునస్వామి మందిరం శంకరమఠంలో ఉంచినారు. ఈ వార్త తెలిసి శ్రీరాంశరణ్ గారు ప్రభుదత్త బ్రహ్మచారి గారు వచ్చి రామకోటి ఉత్సవాలకు తీసుకొని పోయి కౌపీనం ధరింపజేసినారు. ఒకసారి వారు దిగంబరిగానే జిల్లెళ్ళమూడికి పోతే మాతృశ్రీ అనసూయమాత "నాయనా! ఇది ధర్మం కాదు, ఈ గుడ్డ చుట్టుకో" అంటూ ఒక చిన్న పంచె ఇచ్చినారు.

నాటి నుండి అంత్యకాలం దాక అవధూతలవారు ఒక సన్నపంచె చుట్టుకొని పెక్కు ప్రదేశ ాలు తిరిగి అనేక నామ సప్తాహాలు చేసినారు.

సియా రఘువరదాసు గారు నామసప్తాహం జరిపేచోట స్థానికులు ఒక కిలోమీటర్ మేర తాటాకు చలువపందిళ్ళు వేసి విద్యుద్దీపాలంకరణం చేసేవారు. దాసుగారు హార్మోనియం వాయిస్తూ నామసంకీర్తనం చేస్తుంటే శిష్యులు అనుకీర్తనం చేసేవారు. వేలసంఖ్యలో చేరిన భక్తులు భోజనాలు చేస్తుండగా దాసుగారు పంక్తుల్లో నామం చేస్తూ తిరిగేవారు. కబళే కబళే గోవింద నామం చేస్తూ తినండి అనేవారు. వారిని వేదికపై ఎవరైనా పొగడినా పాద నమస్కారం చేసినా వారికి కోపం వచ్చేది. వారివలె నిరాడంబరత్వం, సర్వసమానత్వం, నిస్పృహత్వం గల యోగులు చాలా అరుదు. దాసుగారు ఏలూరులో సప్తాహం చేస్తుండగా ఒక బీద బ్రాహ్మణుడు వచ్చి తన కుమారునికి ఉపనయనము చేయటానికి సహాయం చేయించండని ప్రార్థిస్తే, ప్రాతూరి గోపాలకృష్ణమూర్తి గారు తమ కూతురు వివాహానికి ఆహ్వానిస్తూ ప్రయాణం ఖర్చులకిచ్చిన డబ్బంతా ఇచ్చి అవసరమైతే మరల రండన్నారు.

ఒక పేద భక్తురాలు దాసు గారిని భిక్షకు ఆహ్వానించినది. శ్రీవారామెతో "నీవు భక్తితో నామం చేస్తుందు ఆహ్వానం లేకుండానే మీయింటికి వస్తా" నన్నారు. మరునాడొక శ్రీమంతుడు స్వామివారిని భిక్షకై ఆహ్వానించి కారు పంపినారు. "నీ ఆస్తి అంతా నీ కష్టార్జితం కాదుగదా. నీవూ నామం చేస్తూ స్వఆర్జితంతో పెట్టితే వస్తాను" అన్నారు. ఆనాడే ముందుగా చెప్పకుండా ఆ పేద భక్తురాలింటికి పాదచారిగా పోయి పచ్చడిమెతుకులు భిక్ష చేసి ఆమెను సంతోషపెట్టినారు. దాసు గారికి భక్తియే ప్రధానం కాని సిరిసంపదలు ఆడంబరాలు కావు.

1953లో గుంటూరులో జరిగిన రామకోటి ఉత్సవాలప్పుడు దాసు గారు వేదిక ఎక్కి **"శ్రీరామ జయరామ జయ జయరామ"** అంటూ దర్బారి కానడరాగంలో నామసంకీర్తనం చేస్తుంటే వేల సంఖ్యలో చేరిన భక్తులు మేనులు మరచి రామనామామృత పానం చేసినారు. దాసు గారు **హనుమాన్ చాలీసా** చెక్కించిన రాతి పలకలను గుంటూరు రామనామక్షేత్రం గోడలకు అతికించినారు. అటు తరువాత ఆంధ్రదేశం పెక్కుతావుల్లో **హనుమాన్ చాలీసా** రాతిపలకలు మందిరాల గోడలకు అతికించే కార్యక్రమం చేపట్టినారు.

6-9-74 నుండి 13-9-74 వరకు అరుణాచలంలో "అరుణా చలనామ" సప్తాహము చేసినారు.

విధివిరామం లేకుండా దాసు గారు సంకీర్తనం చేస్తుంటే గుండెపోటు వచ్చి ఇబ్బంది పడినారు. డా॥ విజయకుమారి శ్రీవారిని తమ యింటికి తీసుకొని పోయి చికిత్స చేయించినది. నయమైన తరువాత నరసరావుపేటలో మరల గుండెనొప్పి వస్తే హైదరాబాదు భక్తుడు కాసోజి సత్యనారాయణ శ్రీవారిని హైదరాబాదుకు తీసుకొనిపోయి ఉస్మానియా ఆసుపత్రిలో 20 దినాలు చికిత్స చేయించి అటు తరువాత తమ యింటికి తీసుకొనిపోయినారు. నీల్ రోజనర్ అనే అమెరికా దేశస్తుడు శ్రీవారిని అమెరికాకు తీసుకొనిపోయి చికిత్స చేయిస్తానంటే వెంకటరత్నం గారు అంగీకరించలేదు. శ్రీవారికి తమయింటి నాల్గవ అంతస్తుపై ప్రత్యేక వసతులు ఏర్పాటు చేసి వీణ, నిరంజన్, అశోక్‌లను సేవలో నిలిపి 1975 మే మాసంలో ఆ దంపతులు విదేశాలకు పోయినారు. దాసు గారికి అవసానకాలం వచ్చినట్లు ముఖ్య శిష్యులు తెలుసుకొన్నారు. శ్రీవారు సత్యనారాయణ గారింట్లోనే శా.శ. ౧౮౯౭ రాక్షస సంవత్సరం జ్యేష్ఠశుద్ధ విదియ ఉదయం 5 గం॥లకు బుధవారం (11-6-1975) నాడు నామం చేస్తూ శ్రీహరి పాదపద్మాల్లో కలిసి పోయినారు. వెంటనే వారి శరీరాన్ని విజయవాడకు నామసంకీర్తనచే ఊరేగించి కృష్ణానదిలో వదిలినారు. ప్రభుదత్త బ్రహ్మచారి గారు "ఒక భావుకుడు భక్తిరసా ప్లావితమనస్కుడు ఐన శ్రీ రఘువరదాసు మననుండి భగవత్సన్నిధికి పోయినారు. ఆయన చేసిన నామసంకీర్తన భక్తుల హృదయాలలో చెరగని ముద్ర. నామం ద్వారా ఎందరినో తరింపజేసిన పుణ్యపురుషుడాయన. అట్టి భావుకహృదయాన్ని స్మరిస్తూ యావదాంధ్రప్రజలు ఆయన ప్రచారం చేసిన నామసంకీర్తనం ద్వారా తరింతురుగాక" అని సందేశం పంపినారు.

15-6-1975 నాడు తిరిగి వచ్చిన సత్యనారాయణ దంపతులు శ్రీవారికి గొప్పగా మండలారాధన జరిపించినారు. ఆనాటి నుండి సత్యనారాయణ గారు దాసుగారి జన్మదిన సందర్భంగా ప్రతి వైకుంఠ ఏకాదశి నాడు అఖండ హరేరామ నామ ఏకాహం; ప్రతి వైశాఖ బహుళ దశమి హనుమజ్జయంతి నాడు **హనుమాన్ చాలీసా** ఏకాహం; మరునాడు హరే

రామనామ సప్తాహం ప్రారంభించి స్వామి వారి ఆరాధన రోజు రేయింబవళ్ళు, జ్యేష్ఠశుద్ధ తదియ నాటివరకు జరిపినారు. నాటి నుండి హైదరాబాదు సప్తాహాలలో ఆంధ్రదేశం పెక్కు ప్రాంతాల నుండి భక్తులు వచ్చి పాల్గొంటారు. స్వామివారి సంకీర్తన టేపులు సాయంకాలం 6 నుండి 8 వరకు వినిపిస్తారు. కాసోజి కమలమ్మ గారు 9-4-1994న, సత్యనారాయణగారు 2-12-1994 న స్వర్గస్తులైనారు. అప్పటి నుండి వారి పిల్లలు, బాపట్ల హైమవతి తదితర భక్తులు ఉత్సవాలు శ్రద్ధగా జరుపుతున్నారు.

శ్రీ సియా రఘువరదాసు గారు తమ చరమదినాలు గడిపిన కాసోజి సత్యనారాయణ గారి ఇంట్లో జ్ఞాపకచిహ్నంగా 4వ అంతస్తులోగల గదిలో శ్రీవారి నిలువెత్తుపటము కండ్లజోడు చేతికఱ్ఱ వారి ఇతర వస్తువులు భద్రపరచి ప్రతి సంవత్సరం జ్యేష్ఠమాసంలో వారి శిష్యులు 7 దినాల సప్తాహదీక్షతో సంకీర్తన జరుపుతున్నారు. ప్రకాశం జిల్లా కారంచేడులో దాసు గారి పాలరాతి విగ్రహమును ప్రతిష్ఠించి నామసంకీర్తనం చేస్తున్నారు. కందులూరులో చావా నాగేశ్వరరావు అనే భక్తుడు దాసు గారి బాణీలో నామ సంకీర్తనం చేస్తూ ఒక ఆశ్రమం స్థాపించి నిత్య సంకీర్తనం చేస్తున్నారు. శ్రీ సియా రఘువరదాసు గారి పేరుతో ఆంధ్రదేశంలో వందలకొలది నామసంకీర్తన సంఘములున్నవి. ఆంధ్రరాష్ట్రానికి తొలిసారిగా హనుమాన్ చాలీసా తెచ్చి భక్తుల హృదయాలలో నాటిన చిరస్మరణీయులు, భగవన్నామామృతాన్ని దేశమంతటా పంచిన పుణ్యాత్ములు శ్రీ సియా రఘువరదాసుగారి ఋణం తీర్చుకోరానిది. వారి గురించి మరికొన్ని విషయములు ఇలా చెప్పుకోవచ్చును -

- నిరహంకారంతో ధనాపేక్ష లేక నిరంతరం భగవన్నామ కీర్తనతో రమించిన నిజమైన స్వామీజీ అవధూత స్వామి.
- ఎవరన్నా డబ్బు ఇచ్చినా, అవధూతలకు బ్యాంకు ఎకౌంట్లు, ఆశ్రమాలు ఉండకూడదని, వెంటనే తగినవారికి దానము చేసేవారు.
- ఒకే అంగవస్త్రముతో జీవిస్తూ, **వాసుదేవ వాసుదేవ** అని బిగ్గరగా అంటూ ఉదాసీనంగా జీవించారు. ఎవరన్నా వస్త్రములు, పండ్లు ఇచ్చినా వాటిని తీసుకొని తనకు తోచిన వారికి వెంటనే దానం చేసేవారు. డబ్బును నిల్వచేసే వారు కాదు. ప్రయాణానికి ఎవ్వరైన రైలు టిక్కెట్టు కొని పెట్టేవారు.

- హైదరాబాదు షాపూర్‌వాడీ భవనములో శ్రీ స్వామి వారి సంకీర్తన శ్రీ వేణుగోపాల్‌రెడ్డి గారు ఏర్పాటు చేసినారు. దివ్య జీవన సంఘ సభ్యుల సదస్సు ప్రారంభించుటకు రాష్ట్ర గవర్నరు శ్రీఖండూ బాయి దేశాయిని ఆహ్వానించారు. స్వామివారి సంకీర్తన కాలపరిమితిని నిర్దేశించారు. గవర్నరు రావడం ఆలస్యమైనది. శ్రీ స్వామి వారు నిర్దేశించిన కాలపరిమితి ముగియడంతో మంగళం పాడి నామ సప్తాహ మండపమునకు వెళ్ళినారు.. క్రమశిక్షణ పాటించాలి అని విరమించుకొన్నారు. శ్రీ స్వామివారు క్రమశిక్షణకు ప్రాధాన్యము ఇచ్చేవారు. నిరాడంబరుడు, నిగర్వి. అటువంటివారిని యిక చూడలేము. చాల అరుదు కూడా.
- అఖండనామ మహామంత్ర సంకీర్తన సప్తాహము వివిధ ఊళ్ళలో ఏర్పాటు చేసేవారు. మరి డబ్బు లేదు కదా! ఎట్లా అని శిష్యులు అడిగితే ఆ రాముడే చూసుకుంటాడు అని మొదలు పెట్టేవారు. మిగిలిన పావలా, డబ్బుతో సహా దేవస్థానం హుండిలో వేసేవారు.
- ధనికుల ఇండ్లలో కన్నా సామాన్యుల ఇండ్లలోనే భిక్ష తీసుకొనేవారు. ధనికుడు తన ధనం ఎట్లా సంపాదించాడో తెలియదు కదా! ఒకవేళ అది అన్యాయార్జిత సొమ్ము అయితే, ఆ పాప ధనార్జనతో తయారైన అన్నాదులు మనల్ని కూడా పీడిస్తాయి కదా! అనేవారు. ఇదే కర్మవాసనలు అంటుకోవడం అంటే.
- ఒకసారి గుంటూరులో ప్రసాదం తీసుకోడానికి బ్రాహ్మణుల ఇంటికి మన స్వామీజీ వెళ్ళారు. ఇంటావిడ శ్రద్ధతో భోజన పదార్థాలు చేసింది. స్వామీజీ భోజనం ఆరగిస్తూ ఈ బీరకాయ కూర చాలా బాగుంది. ఇంకా వడ్డించండి. అని అదే ప్రధానంగా తిన్నారు. ఇల్లాలు సంతోషించింది. స్వామీజీకి పెట్టిన తర్వాత ఆవిడ భోజనం చేస్తూ అది చేదు బీరకాయకూర అని గ్రహించింది. ఎంత పని అయిపోయింది అని స్వామీజీ కాళ్ళపై బడి క్షమించమన్నది. నువ్వు బాధ పడకమ్మా! నా ఇంద్రియాలు అదుపులో ఉండటం లేదు. వాటికి తగిన మందు ఇదే. వాటి పని పట్టాలి. అదను దొరికింది కదా అని వాటిని శిక్షించాను అన్నారు. నివ్వెరపోయింది ఆ ఇల్లాలు!

స్వామివారి జీవితములోని కొన్ని ఘట్టముల విపులీకరణ

(స్వామీజీ) విశ్వేశ్వరరావు తండ్రి గతించిన తరువాత, తల్లిని పోషించడము కూడా క్లిష్ట పరిస్థితి ఏర్పడినది. పాఠశాలకు వెళ్ళి చదువుకోలేని స్థితి. వారు 5, 6 తరగతుల వరకు కూడా చదువుకోలేకపోయారు. రెండు పూటలకు తిండికి జరగని స్థితి. అప్పుడు కొద్ది రోజులు రైల్వే కూలి గ్యాంగ్‌మెన్‌గా ఒక కాంట్రాక్టర్ దగ్గర పని చేసినారు. అది స్థిరమైన ఉద్యోగము కాదు. స్వామీజీ పుట్టక ముందు, వారి తల్లి కాశీ విశ్వేశ్వరుని ఆరాధించి, భర్తతో కలిసి కాశీ యాత్ర చేసివచ్చిన పిదప స్వామీజీ జన్మించారు. అందువలన వారికి విశ్వేశ్వరరావు అని పేరు పెట్టినారు. తల్లి నిరంతరము భాగవతములోని పద్యములు పాడుకొనేది.

- స్వామీజీ కారణజన్ములు కాన, భగవత్ కృప చేత వారికి మధుర కంఠము అబ్బినది. తల్లిని అనుసరించి వారు భాగవతములోని పద్యములను పాడేవారు.
- 1930 ఆ ప్రాంతములో వారికి రఘుజీ అనే వారి స్నేహము కలిగినది. అతనికి నాటాకాల వ్యామోహం వుండేది. బాగా ఆస్తిపరుడు. అతను ధనము వ్యయము చేసి నాటకాలు వేయించేవారు. వారికి ఆ రోజులలో ప్రసిద్ధమైన "సురభి నాటక కంపెని వారితో పరిచయము కలిగినది. వారు స్వామీజీని నాటాకాలలో పాత్రలు ధరించుటకు ప్రోత్సహించినారు. స్వామీజీ అతను చాల సన్నిహితముగా నుండేవారు. ఆయన స్వహస్తం, భోజనం నిష్ఠాపరుడు. తను వండినదే తినేవారు. స్వామీజీకి అదే పెట్టేవారు. ఒకసారి నాటకములో ప్రేక్షకులు చెప్పులు, రాళ్ళు విసిరి, ఈలలు వేసి అల్లరి చేసినారు. అప్పుడు స్వామీజీకి కూడా తాకిడి కలిగినది. దానితో వారికి విసుగు, విరక్తి కలిగి, నాటకరంగము త్యజించినారు.
- రఘుజీ అప్పుడు స్వామీజీ వారిని సంగీతము నేర్చుకొమ్మని ప్రోత్సహించి, విజయనగరం సంగీత కళాశాలలో చేర్పించినారు. కాని స్వామీజీకి కర్నాటక సంగీతము నందు అభిరుచి కలుగలేదు.
- అప్పుడు స్వామీజీ వారిని హిందూస్తానీ సంగీతము అభ్యసించుటకు గ్వాలియర్ మహారాజా సంగీత కళాశాలలో చేర్చినారు. అచట గాత్రము,

అన్ని వాయిద్యములు మరియు తబల విద్యలో నిపుణత శిక్షణ కోసం గురుకుల (Residential) శిక్షణ కలుగజేసేవారు. స్వామీజీ చేరిన కొత్తలో వారి గురువు గారు 'మాల్‌కోస్' రాగం నేర్పినారు. స్వామీజీ ఏకసంధాగ్రాహి. మరునాడు స్వామీజీ, వండిన పాత్రలు లోపలికి దిగి, రాగం ఆలాపించుచు శుభ్రం చేస్తున్నారు. ఇంతలోనే, ఒక ఉన్నత విద్యార్థి (వేదవ్యాస్ అనేవారు) గురువుగారి దగ్గరకు వచ్చి పెరటిలో నుంచి వినుపించుచున్న ఆలాపన విని, ఎవరు ఇంత చక్కగా పాడుచున్నారు. మాకు మూడేళ్ళ నుంచి అభ్యసించినా ఇంకా ఈ రాగం వంటపట్టలేదు అని అడిగితే "ఆ అబ్బాయి ఆంధ్రా నుంచి కొత్తగా వచ్చినాడు" అన్నారు. అప్పుడు వేదవ్యాస గారు పెరటిలోకి వెళ్ళి స్వామీజీని చూచి కంటతడి పెట్టుకొన్నారు. గురువు గారితో 'గురుజీ ఆ అబ్బాయిని చూస్తే సరస్వతీ పుత్రుడులాగున్నాడు.' అతనికి ఇటువంటి పనులు నియమించకండి అని ప్రార్థించినారు. అప్పటి నుండి గురువుగారు స్వామీజీకి ప్రత్యేకంగా నేర్పేవారు. 7 సం॥ల కోర్సు 3 సం॥లో పూర్తి చేసినారు. తదుపరి శిక్షణలో (ప్రథమ శ్రేణిలో) ఉత్తీర్ణులైన వారికి ఆకాశవాణిలో (AIR) 'A' Class (Artist) 'కళాకారులు' గా నియమించి పాడే అవకాశం ఇచ్చేవారు. (Campus Selection) మంచి వేతనం ఇస్తూ ప్రతి కచ్చేరికి అదనపు వేతనం కూడా ఇచ్చేవారు.

స్వామీజీకి, ఆకాశవాణి నుండి ప్రసారము చేయుటకు కంఠము సమన్వయ పరీక్ష కొరకు (Audition Test) నెల వ్యవధి ఇచ్చి లక్నోకు రమ్మన్నారు. స్వామీజీ ఇంతటితో తల్లి యొక్క కష్టము తీరునని సంతోషించినారు. వారి యొక్క సహాధ్యాయి గోరఖ్‌పూర్ నివాసుడు, అతనితో పాటు తీసికొనివెళ్ళాడు. అచట కొన్ని చోట్ల స్వామీజీకి Programmes ఏర్పాటు చేశాడు. కొంత డబ్బు మరియు మెప్పులు గణించినారు. పిమ్మట వారు అయోధ్యలో శ్రీ జానకీవల్లభశరణ్ మహారాజ్ (125 సం॥ వయస్సు గల మౌన స్వామి) గారిని దర్శించి వారి ఆశీస్సులకై పాదాభివందనము చేసినారు. వారు యోగ దృష్టిగల వారు. స్వామీజీని చూడగానే వారి యొక్క భవిష్యత్ అవగాహనమై రామనామము పాడి వినిపించమన్నారు. అచటివారంతా ముగ్ధులై ఎంతటి భాగ్యము మీది. మహారాజ్ ఎవ్వరిని దగ్గరకు

రానివ్వరు, పలకరు. అటువంటి వారు మిమ్ములను రామనామము పాడమన్నారు సంకోచించకుండా పాడండని సూచించారు. వెంటనే స్వామీజీ హార్మోనియమ్ తీసికొని తులసీదాసుగారి భజనలు సంగీత శాస్త్ర పరంగా పాడినారు. వారికి, సహాధ్యాయి తబలా అనుకరించారు. మహారాజ్ గారు నేను రామనామం పాడమన్నాను గాని సంగీతము పాడమనలేదే? సంగీతము వెంట పడితే భ్రష్టులవుతారు. ఈరోజు నుండి సంగీతము పాడను రామనామము పాడుతానని వాగ్దానము తీసికొని, స్వామీజీకి బ్రహ్మచర్య దీక్షనిచ్చి వైష్ణవ పద్ధతిలో 'సియా రఘువరదాసు'అని నామకరణము చేసినారు. తరువాత వారు (అలహాబాద్) 'ఝూసి' వచ్చి అచటి గంగ ఒడ్డుననున్న ఒక చిన్న గుట్టపైన ఉన్న ఆంజనేయ స్వామి, రాములవారి దేవాలయమునకు వచ్చినారు. ఆ ఆలయములో నొక వృద్ధ పూజారి **"తులసిదాసు రామచరితమానస్"** పారాయణ నిరంతరము చేయుచుండేవారు. అతనికి **ఆంజనేయస్వామి** పైన అచంచల భక్తి. హార్మోనియమ్, తబల సహకారముతో కీర్తించుచు, పారాయణ చేసేవారు. స్వామీజీ వారి రామాయణ గానము విని తన్మయులై అయాచితముగా వారితో పాడసాగారు. ఆ పూజారి స్వామీజీ మధుర కంఠము విని అశ్రుధారలతో పులకాంకితులై, వారిని కొద్దిరోజులు ఉండమని ప్రార్థించినారు. అచట కీర్తన జేయుచుండగా స్వామీజీకి పక్షవాతము వచ్చి మాట రాలేదు. చేయి కాలు స్వాధీనము తప్పినవి. పూజారి గారు మీకేమి భయము లేదు, ఇచట ఏమి లోటు లేదు. మీకు మా పరివారం సేవ చేసి వైద్యము చేయించి నయము చేయించెదరు అని చెప్పి **'హనుమాన్ చాలీసా'** పుస్తకమునిచ్చి దానిని పారాయణ చేసి కొనండి. మీకు స్వాస్థ్యము కలుగునన్నారు. తులసీదాసు గారికి కూడా పక్షవాతము వచ్చినప్పుడు **హనుమాన్ చాలీసా** రచించి పారాయణ చేసి, ఆరోగ్యము పొంది రాముల వారి కార్యము పూరించినారు అని చెప్పినారు.

స్వామీజీ మనస్సులో నిరంతరం పాడుకొనుచూ 40 రోజుల తదుపరి పూర్ణ స్వస్థత పొందినారు. అప్పటి నుండి వారికి సంకీర్తన చేయుచుండగా దాని బాధ ఏమి ఉండేది కాదు. కానీ మాట్లాడేటప్పుడు తడపడేది (నత్తి). చివరి దశలో మాత్రం ఎడమ చేయి హార్మోనియం వాయించుటకు ఇబ్బంది కలిగేది. శ్రీ జానకీ వల్లభశరణ్ మహారాజ్ గారికి ఇచ్చిన వాగ్దానం మరచినందున ఇలాగైనదని తెలుసుకొని అప్పటి నుండి శాస్త్రీయ సంగీతము

పాడటం మానేసి భక్తి భావముతో భజనలు పాడేవారు. ఎక్కడ పాడినా చివరికి **హనుమాన్ చాలీసా** పాడేవారు. చాలీసా యొక్క మహత్యము చెప్పేవారు. అచట నుండి ఝూసీలోనున్న ప్రసిద్ధ సాధు శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారి మహారాజ్ గారి ఆశ్రమము దర్శించినారు. వారు వీరి కీర్తనలు విని తన్మయులై కొద్ది రోజులు అచట ఉండమన్నారు. ఇంతలో AIR వాళ్ళు ఇచ్చిన గడువు తీరి contract రద్దైనది. 1947 వరకు స్వామీజీ బ్రహ్మచారి మహారాజ్ వారి ఆశ్రమములో నుండెవారు. ఒకసారి మహారాజ్ గారి ఆశ్రమమునకు బృందావనంలో కాళ్ళు లేని ఒక సాధువు వచ్చి రెండు మూడు రోజులు ఉంటాను నాకు ఎవరైనా సేవ చేసెదరా అని అడిగితే, మహారాజ్ గారు స్వామీజీని నియమించినారు. ఆ రాత్రి సాధువు విశ్రమించి వుండగా పెద్ద త్రాచుపాము వచ్చినది. సాధువు స్వామీజీ కునుకు వేస్తూ వుంటే "రఘుజీ సోయా క్యా" అని హెచ్చరించేవారు. విద్యుత్ దీపములు లేవు ఆ రోజులలో. చిన్న ప్రమిద వెలుగుచుండెను. దాని కాంతిలోనే స్వామీజీ పామును చూచి భయకంపితులైనారు. సాధువు భయపడకు అదేమీ చేయదు అని తన దగ్గరనున్న కర్రను యిచ్చి పాము దగ్గర ఉంచమన్నారు. వారి యొక్క మహాత్యము వల్ల ఆ పాము ఆ కర్రకు చుట్టుకొన్నది. సాధువు దీనిని నెమ్మదిగా తీసికెళ్ళి బయట వదిలేయమని, దాని దారిన అది వెళ్ళిపోతుందని చెప్పారు. స్వామీజీ మెల్లగా కర్రను పట్టుకొని బయట వదలితే వెళ్ళిపోయింది. ఈ ఘటన మహారాజ్ గారితో చెప్పి ఆ సాధువు రఘుజీ చాలా బాగా తనకు పరిచారం చేశాడని మెచ్చుకొని ఆశీర్వదించి వెళ్ళిపోయినారు. నాటి నుండి మహారాజ్ ఆశ్రమ నిర్వహణ, వంటలు వండడము, పాత్రలు పరిశుభ్రము చేయడము, ఆర్థిక వ్యవస్థ చూచుకొనటము వీరికి అప్పగించినారు. శిష్యుల సహకారంతో స్వామీజీ చక్కగా నిర్వహించినారు. నిత్యము సాయంకాలము పూజ ముగిసిన పిదప సంకీర్తన చేయుచుండెవారు. 1947 లో గుంటూరులో రామనామ క్షేత్రం ఉత్సవాలకు మహారాజ్ గారిని ఆహ్వానించినారు. మహారాజ్ ఎచట వెళ్లిన కూడా గంగాజలమే తీసికొనేవారు. అందుచేత వారి వెంట పెద్ద పెద్ద పీపాలలో గంగా జలం తీసికెళ్ళేవారు. మహారాజ్ గారితో స్వామీజీ, పరివారము వచ్చినారు. ఉత్సవాలలో స్వామీజీని సంకీర్తన చేయమన్నారు. అచటివారంతా మంత్రముగ్ధులై ఆనందపడేవారు. హిందీ భజనలే పాడేవారు, కానీ తెలుగులో అర్థము వివరించేవారు. అప్పటికి 'హరేరామ' నామము పరిచయం లేదు. **'శ్రీరామ జయరామ'** అని పాడేవారు.

ఉత్సవాలు ముగిసిన పిదప తిరిగి వెళ్ళిపోయినారు. మహారాజ్ గారు ఇలా పర్యటన వెళ్ళినప్పుడు వారికి గంగాజలం ఏర్పాటు చేయడం కష్టతరంగా ఉండేది. ఒకసారి గంగాజలం సరిపడలేనందున, స్వామీజీ సాహసించి మంచి నీటిని కలిపి ఇస్తే, వెంటనేవారు రుచి మారడంతో కనుగొని ఎవ్వరీ పని చేసారని కోపపడ్డారు. భయంతో ఎవ్వరు బదులు చెప్పలేదు. అంతలో మహారాజ్ గారు, రఘుజీ నీవు చేసావా అంటే ఔనని చెప్పారు. ఎందుకు ఇలా చేసావు అంటే 'మహారాజా' నామస్మరణతో తీసికొంటే అంతా పవిత్ర గంగా జలమే కదా' అంటే సంతసించి ఏ మంచి నీరు లభ్యమైతే దానినే తీసుకొనేవారు. మహారాజ్ గారితో బృందావనం వెళ్ళిపోయారు. 1948లో మరల గుంటూరు రామనామ క్షేత్రం ఉత్సవాలకు వచ్చినారు. తరువాత, తరచూ వెళ్ళుచూ వస్తూ వుండేవారు. అప్పుడు శ్రీ సుబ్బారెడ్డి చెన్నూరు (కడప జిల్లా) వాస్తవ్యులు స్వామీజీని కలవటం జరిగినది. వారు స్వామీజీ పాదాలను పట్టుకొని శిష్యునిగా స్వీకరించమని ప్రాధేయపడ్డారు. కాని, స్వామీజీ నిరాకరించి తల్లి సేవ గొప్పది. "మాతృదేవోభవ" కదా అని చెప్పి వెళ్ళిపోయినారు. వీరికి తండ్రి లేరు, చాలా బీద స్థితి. స్వామీజీ వీరికి మధుకరం ఏర్పాటు చేసినారు. వారే రామదాసు గారు. ఒకసారి స్వామీజీతో బృందావనం వెళ్ళినారు. అచట రాజగోపాలం అనే ఆంధ్ర అతను మధుకరం చేసుకొంటూ వుండేవాడు. వారికి అచట ఆహారం సహించలేదు. అతను రామదాసు గారితో, ఆంధ్ర వెళ్ళిపోవాలని ఉన్నది, స్వామీజీని ప్రార్థించి ఏదైన ఏర్పాటు చేయమని అడిగినాడు. అప్పుడు స్వామీజీ గుంటూరులోనున్న శ్రీ రాగం ఆంజనేయులు గారికి ఉత్తరం వ్రాసి ఇచ్చినారు. ఆ అబ్బాయి స్వామీజీతో, తనకు కృష్ణుడంటే చాల ప్రాణం. కాని నాకు చాలా కోపమున్నది, దాని వలన గొడవలు, ఇబ్బందులు కలుగుచున్నది. ఏదైన ఉపాయము చెప్పండి అని అడిగినాడు. అప్పుడు స్వామీజీ అతనికి నీకు కోపము వచ్చిన, గొడవ వచ్చిన కృష్ణునితోనే పెట్టుకో. అతని పైన కోపగించుకో, పోట్లాడు, అని చెప్పి పంపినారు.

అతను గుంటూరు వచ్చి శ్రీ రాగం ఆంజనేయులు గారికి స్వామీజీ ఇచ్చిన ఉత్తరం ఇచ్చినారు. వారు చి॥ రాజగోపాల్‌కు రామనామ క్షేత్రం దగ్గరలో ఒక గది ఏర్పాటు చేసి, భిక్షకు క్షేత్రంలో వెళ్ళి తీసికో అని చెప్పినారు. తల్లి సేవకై మరల రామదాసు గుంటూరు వచ్చినారు. చాలా రోజులైనది, శ్రీ రాజగోపాలుగారు ఎలాగున్నారో విచారించుదామని శ్రీ రాగం

ఆంజనేయులు గారిని అడిగితే క్షేత్రం ఎదురుగానున్న గదిలో వుంటున్నారని తెలిపినారు. రామదాసు ఆ గది దగ్గరకు వస్తే, గదిలో నుండి పెద్ద పెద్ద కేకలు వినిపించుచున్నాయి. ఎవరో పోట్లాడుచున్నారు. తలుపు మూసి యున్నది. ఒక కిటికీ కొద్దిగా తీసివుంటే, అందులో నుంచి రాజగోపాల్ కృష్ణుని బొమ్మ ఎదుట నిలబడి కేకలేస్తూ, "నీకు బుద్ధి లేదా ఎందుకు నన్ను బయట పంపినావు, అచట వారితో నాకెందుకు గొడవలు పెట్టావు" అని విలపించుచున్న దృశ్యం రామదాసు చూచి ఆశ్చర్యపోయినారు. గదిలోకి వచ్చి అతనితో ఏమైనది ఎలాగున్నారని అడిగినారు. అతను తెప్పరిల్లి రామదాసును చూచి నమస్కరించి కుశలం అడిగినారు. రామదాసు మీకేమైనది ఇలా గొడవలు పడుచున్నారు అనుకూలముగా లేదా ఇచట అని అడిగితే, స్వామీజీ పుణ్యమా అంటూ అన్నీ చక్కగానున్నది అన్నారు. మరి ఈ గొడవలేమిటి అంటే, ఏమీ లేదు "నాకు కోపం వచ్చినప్పుడల్లా, నా కృష్ణునితో దెబ్బలాడుతాను" అని అన్నారు. రామదాసు, స్వామీజీ బోధ బాగా వంట పట్టినది ఇతనికి అని మెచ్చుకొన్నారు. తనకు కూడా చాలా కోపం వున్నది, ఓర్పు సహనం లేదు. కాని ఏమీ సాధించలేకపోయినాడు. స్వామీజీ బృందావనం నుండి గుంటూరు వచ్చారు. రాజగోపాల్ గురించి కుశలమడిగి, రామదాసుతో అతని గదికి వచ్చారు. తలుపు మూసి వుంది, భరించరాని దుర్గంధము వస్తూ వున్నది. హఠాత్తుగా రాజగోపాలం మరణించినాడు. ఎవ్వరు గమనించలేదు. కళేబరముకు పెద్ద పెద్ద ఈగలు ముసురుకొన్నవి. భయంకర దృశ్యం. రామదాసు స్వామీజీతో మనకెందుకు, రాగం ఆంజనేయులు గారితో చెప్పి పురపాలక సంఘము వారికి కబురు చేస్తే తగు చర్యలు తీసికొంటారు మనం వెళ్ళిపోదాము అన్నారు. స్వామీజీ అది జరగని పని అని, తుండు గుడ్డని ముక్కుకు కట్టుకొని, శవమును రోడ్డుకు ప్రక్కనయున్న గుంతలో, మట్టి తీసి పూడ్చిపెట్టి, ఫినాయిల్ పోసి నీళ్ళతో గది శుభ్రము చేసి సున్నము వేయించమని రాగం ఆంజనేయులుతో చెప్పి వెళ్ళిపోయినారు. వారి యొక్క విశిష్టత, తెలిపే సంఘటనలు పెక్కు కలవు. హరే రామ్ బాబా హోషంగాబాద్ దర్శనార్థమై స్వామీజీ వెళ్ళినారు. వారు కుష్టురోగి వేళ్ళు, ముక్కు, కాళ్ళు అన్ని కుళ్ళిపోయి రక్త సిక్తముగానున్నది. భరించలేని స్థితి. కానీ వారికి దేహబుద్ధి లేదు. వారు ఏ పరిస్థితిలోనున్నా నిరంతరము **"హరే రామ"** నామము వినిపించటానికి శిష్యులను నియమించినారు. వారి దర్శనమునకు వచ్చినవారు **"హరే రామ"** నామము

ఒక గంట చేస్తే కాని లభ్యమైయ్యేది కాదు. స్వామీజీ, హార్మోనియమ్ తబల సహకారముతో మధురంగా గానం చేసినారు. వారు సంతసించి, "అఖండ నామ సప్తాహముగా" రాగ, తాళ యుక్తముగా చేయమని ఆదేశించినారు. స్వామీజీకి బృందావనంలోనున్న శ్రీ సీతారామ ఓంకారనాథ ఠాకుర్‌జీ తో పరిచయం కలిగినది. వారు మంచి సంగీత పండితులు. వారు దాదాపు 100కు పైగా స్వర పరిచయం హరేరామ నామమునకు చేసినారు. దానిని వారి శిష్యుడు అచ్చు వేయించినారు. వారు ఏ సమయములో ఏ రాగము పాడవలెనని తెలిపినారు. దానిని అనుసరించి స్వామీజీ ఒక్కొక్క రాగమునకు అనేక సంగతులు విస్తరించినారు. అనేక తాళములలో కూడా పాడటానికి శిష్యులకు నేర్పినారు. ఇలాగా **"హరే రామ"** నామము మరి ఇతర 'ఏక నామము' పాడుటలో వారికి వారే సాటి. ఎంత సంగీత విద్వాంసులైన గంటల తరబడి 'ఏకనామము' పాడలేరు. ఘంటసాల వంటి వారు కూడా పాడలేక వారికి జోహారులు అర్పించినారు. శ్రీరామదాసు గారు స్వామీజీని తనకు మంత్రోపదేశం ఇవ్వమని అడిగితే, వారు శ్రీ సీతారామ ఓంకారనాథ ఠాకుర్‌జీతో ఉపదేశము యిప్పించినారు. రామదాసు గారికి మంత్ర గురువు ఠాకుర్‌జీ అయినా, శిక్షా గురువు స్వామీజీ వారే.

శ్రీ చింతలపాటి రాఘవయ్య అనేవారు విజయవాడలో నుండేవారు. ఆ రోజులలో స్వామీజీ ఒక సంచిలో బొగ్గులు వేసికొని గోడల మీద **'శ్రీరామ శ్రీరామ'** అంటూ వ్రాసేవారు. అల్లరిపిల్లలు వీరిని పిచ్చివాడనుకొని, రాళ్ళతో కొట్టేవారు, దూషించేవారు. కాని స్వామీజీ ఏమనకుండా వేరే వీధిలోనికి వెళ్ళి అచట **'శ్రీరామ'** అంటూ వ్రాసేవారు. అచటికి కూడా పిల్లలు వెళ్ళి అల్లరి చేసేవారు. శ్రీ రాఘవయ్య గారు ఇది చూచి ఆ అల్లరి పిల్లలను చెదరగొట్టి స్వామీజీని తన ఇంట్లో దాచేవారు.

స్వామీజీ రామదాసుతో **"కనకదుర్గ"** కొండపైనున్నప్పుడు వేకువ ఝాములో నామము పాడేవారు. దూర శ్రవణ యంత్రము వలన విజయవాడలో చాలా ప్రాంతాలకు వినిపించేది. ఒక రోజున ఒక సాధువు అచటికి వచ్చి హిందీలో అచట ఆ పూట భిక్ష లభించునా అని అడిగినారు. రామదాసు గారు లోనున్న స్వామీజీతో ఈ మాట చెప్పినారు. స్వామీజీ వచ్చి హిందీలో 'లభించును' రమ్మని ఆహ్వానించి అనేక పళ్ళతో ఆతిథ్యము ఇచ్చారు. సాధువు తృప్తి చెంది గదిలోనున్న 'దూరశ్రవణ' యంత్రమును చూచి, అదేమిటని అడిగినారు. స్వామీజీ దాని ద్వారా దూర ప్రాంతాలకు

నామం పాడి వినిపించుచున్నామని చెబితే, సాధువు కాదు నీ నామం వినుపించుచున్నావా, 'భగవన్నామమా' అని అడిగినారు. నిజం చెప్పారు మీరు, మేము 'నామం' పాడుచున్నా అహంకారం పోలేదు. నేను బాగా పాడుచున్నానని మెప్పుల కోసం చేయుచున్నాము అని తెలిపినారు. ఇలాగా స్వామీజీ కపటము లేకుండా మనస్సులోని సత్యమును వెలిబుచ్చేవారు.

1954లో తురీయ ఆశ్రమము మట్టిపూడిలో స్వీకరించినారు. "సియా రఘువరదాసు గారు - శ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వామీజీగా" వ్యవహరింపబడ్డారు. ఐనా చాల మంది భక్తులు రఘువరదాసు అనే సంభోదించేవారు. స్వామీజీ ఆశ్రమ స్వీకారము కాగానే మట్టిపూడిలో సప్త సప్తాహములు నిర్వహించినారు. గురుస్వామి గారు స్వామీజీని కేవలం ఆత్మ జ్ఞానము కొరకు ఏకాంతముగా సాధన చేయవలెనే కాని సన్యాసులు, సర్వసంగ పరిత్యాగము చేసినవారు, సంకీర్తనలు, భజనలు చేస్తూ సమాజములో కలిసిమెలసి ఉండరాదని నిషేధించారు. గురువుగారి ఆజ్ఞ మేరకు స్వామీజీ ఒక సంవత్సరము పాటు సంకీర్తన చేయలేదు. భక్తులంతా తపించిపోయారు. అప్పుడు శ్రీ బయన అబ్బయ్య మట్టిపూడి వీరయ్య తదితరులు సాహసించి, గురుస్వామి గారితో, వీరు నామావతారులు, పుట్టినదే నామ సంకీర్తన కొరకు, భక్తుల ఉద్ధారము కొరకు మీరు వారిని యథేచ్ఛగా జీవించుటకు అనుజ్ఞ ప్రసాదించమంటే కనికరించి అంగీకరించినారు. కాని అనాసక్తిగా నుండమన్నారు. అప్పటి నుండి స్వామీజీ యథేచ్ఛగా నామము హార్మోనియమ్, తబల, ఢోలక్, తాళాలతో గానము చేయుచుండేవారు. వారి "నామ సంకీర్తన" పండితులు పామరులు, అన్ని జాతులవారిని, చివరకి నాస్తికులను, సన్యాసులను కూడా ముగ్ధులను చేసేది. వారి సంకీర్తనలో ప్రత్యేకమైన విశిష్ఠత నుండేది. వారిలో మరొక ప్రత్యేకత, "ప్రతి ఒక్కరు ఆయన పరిధిలో వచ్చినవారు "నేనంటే స్వామీజీకి చాల ప్రీతి ప్రేమ" అనే అనుభూతి పొందేవారు. వారు కూడా అందరిని బేధము లేకుండా ప్రేమించేవారు. వారిని దూషించిన వారిని కూడా ప్రేమించేవారు. ఎవ్వరైన తప్పు చేసిన గట్టిగా మందలించేవారు. కాని తరువాత ప్రేమతో వారిని చేరదీసి బాధపడకు నాయనా ఇక మీదట జాగ్రత్తగా మసలుకో అని హితబోధ చేసేవారు. వారిలో రాగద్వేషాలకు తావు లేదు. కేవలం ప్రేమ మూర్తి. ఎవ్వరి దగ్గర నుండి ఒక తృణము కూడా ఆశించేవారు కాదు. అలాంటి స్వాములు చాలా అరుదు. గుంటూరులో సరస్వతి అనే బాల వితంతువు స్వామీజీ గారి భక్తురాలు

ఉండేది. ఆమె శ్రీ పున్నయ్య శాస్త్రి అనే వేద పండితునితో శాస్త్రోక్తముగా స్వామీజీకి పాదపూజ చేయించమని ప్రార్థించినది. వారు కూడా స్వామీజీ భక్తులు. స్వామీజీ అంగీకరించి పాదపూజ చేయించుకొన్నారు. స్వామివారి పాదోదకమును శిరస్సుపై చల్లుకొని సేవించినారు. శ్రీ రామకృష్ణ పరమహంస శ్రీశారదామాతను జగదంబ భావనతో పూజించినట్లు, స్వామీజీ శాస్త్రిగారితో "నేను ఈమెకు పాదపూజ చేసెదనని", ఆ భక్తురాలిని ఆసనముపై కూర్చోమన్నారు. భక్తురాలు అపచారమని నిరాకరించినది. కాని స్వామివారు "నీవు నా భక్తురాలవైతే నేను చెప్పినట్లు చేయ"మన్నారు. శాస్త్రి గారు స్వామీజీ సర్వత్ర బ్రహ్మ భావన కలిగిన వారని చెప్పి ఆమెకు పాదపూజ చేయించి పాదోదకమును శిరస్సున చల్లుకొని సేవించినారు.

1957లో శ్రీ జూలూరు జగదీశ్వరయ్య గారి గృహ ప్రాంగణములో సప్తాహము నిర్వహించినారు. మరపురాని సంఘటన. శ్రీ వేణుగోపాలరెడ్డి "దివ్య జీవన" సంఘ కార్యదర్శి, శ్రీ॥ కృష్ణారావు (Hindustan Lever Co., Sales Representative) తదితర అనేక భక్తులు భజన సమాజ సభ్యులు స్వామీజీ ఆశీస్సులు పొందినారు. సన్యాసాశ్రమము స్వీకరించిన తరువాత స్వామీజీని శ్రీమతి కోడపల్లి రంగమ్మ (శ్రీ॥ బి.వి. రాజు మాజీ మంత్రి గారి సోదరి) వారి స్వగ్రామమునకు ఆహ్వానించి సంకీర్తన ఏర్పాటు చేసినది. అప్పుడు చాలా మంది భక్తులు వారి కృపకు పాత్రులైనారు. తదుపరి స్వామీజీ భీమవరం వచ్చారు. అచట శ్రీ గురుస్వామి మోదలియార్ (శ్రీమతి మీనాక్షమ్మ భర్త) తమిళనాడు నుండి జీవనోపాధి కొరకు వచ్చినవారు అకస్మాత్తుగా స్వామీజీని కలవటం, వారి ఆశీస్సులు పొందటము జరిగినది. అప్పటి నుండి వారు క్రమక్రమముగా బేకరి వృత్తిలో ఎదిగి, "మీనా బిస్కెట్" సంస్థను స్థాపించి వారి కుటుంబ సభ్యులతో తరలి వచ్చి స్థిర నివాసం ఏర్పరచుకొన్నారు. వీరు ప్రప్రథమములో తమిళనాడులో వారి స్వగ్రామములో ఒక చిన్న బేకరిలో కార్మికుడిగా పని చేస్తూ బేకరి వృత్తిలో నైపుణ్యము సాధించినారు. వారి భార్య పేరు సౌ॥ మీనాక్షమ్మ. ఆమె మధుర మీనాక్షి భక్తురాలు. ఆ దంపతులు స్వామీజీని ఆహ్వానించి నవరాత్రులలో 9 రోజుల పాటు సంకీర్తన మరియు సుహాసినుల పూజ, అమ్మవారికి కోటి కుంకుమార్చన, 108 దంపతుల పూజ ఇత్యాది విశేష కార్యక్రమములు నిర్వహించేవారు. వారి గృహములో "మీనాక్షి దేవి యొక్క పాలరాతి

విగ్రహమును చక్కగా అలంకరించి స్థాపితము చేసికొన్నారు. వారు స్వామీజీ విగ్రహము కూడా పాలరాతితో చేయించి ఆరాధించినారు. ఆ దంపతులు చాలా ఉదారులు. స్వామీజీ కృప వలన "మీనాక్షీ" దేవి అనుగ్రహము వలన కలిగిన సిరిసంపదను దాన ధర్మాది కార్యక్రములలో వినియోగించేవారు. 19-4-55 న జూలూరు వారి ఇంట్లో "శ్రీ సీతారామ సంకీర్తన సంఘము" స్థాపించి శెలవురోజున కుటుంబ సభ్యులందరు కలసి సంకీర్తన చేయమని ఆదేశించినారు.

1968 నవంబర్‌లో స్వామీజీ శ్రీ వేణుగోపాలరెడ్డి గారి ఆహ్వానమున సికందరాబాద్‌లో **"శ్రీలక్ష్మీ నారాయణ"** స్వామి దేవాలయంలో దివ్య జీవన సంఘసభ్యుల సదస్సులో **"హరేరామ"** అఖండనామ సప్తాహము నిర్వర్తించారు. అది ఒక భూవైకుంఠముగా విరాజిల్లినది. ప్రప్రథమముగా స్వామీజీ వారికి హృద్రోగము వచ్చి తాడేపల్లి గ్రామంలో శ్రీ సూర్యప్రకాశరావు గారి ఇంట్లో చికిత్స పొందుచున్నారు. శ్రీ సూర్యప్రకాశరావు గారు స్వామీజీని మీరు స్వాస్థత పొందుటకు పూర్ణ విశ్రాంతి అత్యవసరం అని, సికందరాబాద్ కార్యక్రమమునకు వెళ్ళుటకు అనుమతి నిరాకరించినారు. స్వామీజీ దేహాభిమానం త్యజించినవారు కనుక, లెక్క చేయక నామ సప్తాహమునకు వచ్చినారు. అప్పుడు సికంద్రాబాద్, హైదరాబాద్‌లో Cold Wave (శీతల వాయు తుఫాను) ఆవరించి, భరించరాని చలి వున్నది. స్వామీజీ సికందరాబాద్ స్టేషన్‌లో దిగగానే వారి దేహమంతా ఉన్ని వస్త్రములతో కప్పబడినది. ఆ స్థితిలో ఎప్పుడు స్వామీజీని ఎవ్వరు చూచి యుండలేదు. వారు కేవలం ఏక వస్త్రముతో నుండెవారు.

శ్రీ వేణుగోపాల్‌రెడ్డి గారు వారి కారులో తీసుకొనివచ్చి తమ ఇంట్లో మేడ మీదనుంచి వారికి విశ్రాంతి భంగము కలుగకుండనుండుటకు తగు ఏర్పాట్లు చేసినారు. మరునాడు ఉదయం 6 గం॥లకు (26-11-1968) అఖండ నామ సప్తాహము ప్రారంభము. వేకువ ఝాముననే స్వామీజీ నిత్యానుష్ఠానము ఆచరించుకొని, ఉన్ని వస్త్రములను త్యజించి, తన ఏక వస్త్రముతో బయలుదేరి సప్తాహము నిర్ణయించిన సమయమునకు ప్రారంభించినారు. ఆ సప్తాహములో శ్రీ గాయత్రి స్వాములవారు శ్రీ శిష్టా సుబ్బారావు (అంధులు - ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు అధ్యాపకులు భగవత్ గీతా, వ్యాఖ్యాన కృతికర్త) మరియు అనేక సాధు

సత్‌పురుషులు ఆశీనులై యున్నారు. శ్రీ కృష్ణారావు, శ్రీమతి శాంతాసిరూర్, శ్రీ ఆర్.సి. రావు, IAF, (Banjo Player) తదితర అనేక భక్త సమాజములు బ్యాచీలు నిర్వర్తించేవారు.

సప్తాహము ముగించిన పిదప రెండు పట్టణాల మధ్యనున్న 'హుస్సేన్‌సాగర్' చెరువులో పెద్ద తెప్పలో స్వామీజీని నామం పాడుకొంటూ ఊరేగించినారు. తెప్పను రంగు రంగు విద్యుత్ దీపాలతోను, పూలమాలలతోను కనులపండువగా అలంకరించినారు. అది మరపురాని ఆహ్లాదకర దృశ్యం. తదుపరి, స్వామీజీని ఏనుగుపైన మంగళవాయిద్యములతో ఊరేగించినారు. కార్యక్రమములు ముగిసిన తరువాత కొద్ది రోజులు జూలూరి జగదీశ్వరయ్య గారి ఇంట్లో మేడపైననున్నారు. నిత్యము సంకీర్తన చేసేవారు. అందరు అశ్రుపూరితులై పులకితాంగులయ్యేవారు. తరువాత స్వామీజీ ఆంధ్ర వెళ్ళినారు. అచట అనేక చోట్ల సప్తాహములు, హనుమాన్ చాలీసా వ్రాసిన శిలాపలకలు స్థాపించినారు. ఆ రోజులలో ముఖ్యముగా గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలలో క్రైస్తవ మత ప్రచారము తీవ్రముగా నుండేది. అమాయక పల్లె జనులకు ఆశచూపి వారి మతములోకి చేర్చుకొనేవారు. స్వామీజీ ఈ విపత్తును నివారించుటకు పల్లె పల్లెలలో, వీధులలో మెడలో హార్మోనియం ధరించుకొని భక్తులతో సంకీర్తన చేయచు వెళ్ళేవారు. ఈర్ష్యాపరులైన క్రైస్తవులు, చెప్పులు, రాళ్ళు స్వామీజీ పైకి విసిరేసేవారు. బయన అబ్బయ్య, వీరయ్య తదితర భక్తులు, స్వామీజీని దూషించిన క్రైస్తవులను నివారించేవారు. మరునాడు స్వామీజీ మెడలో పాత చెప్పులు మాలగా ధరించి, వారిని అనుసరించే భక్తులను, మీకు ఇంత దేహాభిమానము, అహంకారము నుంటే నావెంట రావలదని నివారించినారు. ఐనా భక్తులు నామము చేస్తూ స్వామీజీ వెంట అవమానములను సహించి అనుసరించేవారు. ఈ దృశ్యము చూచి చాలా మంది స్వామీజీ యొక్క గొప్పతనము గుర్తించి, వారిని బాధించేవారు కాదు.

స్వామీజీ బళ్ళారి అనే గ్రామమునకు వెళ్ళి, అచట 'బాలాంజనేయ స్వామి' దేవాలయంలో హనుమాన్ చాలీసా శిలాపలకలు 5-8-1969 తేదీన ఆవిష్కరించినారు. అచట నుండి సికందరాబాదు వచ్చారు. శ్రీకృష్ణారావు గారి ఇంట్లో సంకీర్తన చేసినారు. అచటికి రామభక్త సమాజము కార్యదర్శి శ్రీ సత్యనారాయణ గారు వారి బృందము స్వామీజీకి సంకీర్తనలో వంత పాడినారు. వారికి స్వామీజీతో జూలూరు జగదీశ్వరయ్య గారి ఇంట్లో

బసచేసినప్పుడు పరిచయము కలిగినది. శ్రీ సత్యనారాయణ గారి బావమరిది శ్రీ కాసోజి సత్యనారాయణ హైదరాబాద్‌లో హిమాయత్‌నగర బస్తీలో నుండెవారు. వారికి ముగ్గురు అబ్బాయిలు, ముగ్గురు అమ్మాయిలు. అకస్మాత్తుగా రెండవ అబ్బాయి గతించినాడు. పుత్ర వియోగముతో వారు మానసిక క్షోభకు లోనైనారు. అప్పుడు వారి సతీమణి శ్రీమతి కమలమ్మ అన్నగారు శ్రీ సత్యనారాయణ, స్వామీజీ రాక తెలియజేసి, వారియొక్క విశేషత తెలిపి వారిని దర్శించి వారి ఆశీస్సులు పొందమని ప్రోత్సహించినారు. కాని శ్రీ కాసోజి సత్యనారాయణ గారికి, సాధువులు, సన్యాసులంటే గౌరవం లేదు. పైగా అవహేళన చేసేవారు. వారు మంచి ధనికులు. బావమరది హిత వాక్కులు పెడచెవిని పెట్టినారు. ఐనా, బావమరది శ్రీ సత్యనారాయణ పట్టుదలతో వారిని స్వామీజీ దర్శనార్థమై తీసికొనివచ్చి, వారికి నమస్కరించి, ఇంటికి రమ్మని ఆహ్వానించమన్నారు. కాని వారు భయపడి, స్వామీజీకి మీరే విన్నవించమంటే, అప్పుడు శ్రీ సత్యనారాయణ, స్వామీజీకి, సంకీర్తన ముగిసిన తరువాత, పరిచయము చేసి అనుమతించమన్నారు. అప్పటికే సాయంకాలము 7 గం॥లు ఐనది. 8 గం॥లకు వారు ప్రయాణమై వెళ్లవలసి యుండేను. కానవారు మరొక మారు వచ్చినప్పుడు చూచెదమన్నారు. స్వామీజీ దర్శనముతోనే మారిపోయిన శ్రీ కాసోజి సత్యనారాయణ గారు, తన కారులో తీసుకొనివెళ్ళి వారిని సమయమునకు రైలు ఎక్కించేదనని ప్రార్థించినారు. స్వామీజీ అంగీకరించి వచ్చి ఒకసారి హనుమాన్‌చాలీసా పాడి బయల్దేరినారు.

రాకపోకలు వాహనముల రద్దీ ఎక్కువగా ఉన్నందున 10 నిమిషములు ఆలస్యమైనది. రైలు తప్పిపోవునేమో అని భయపడుచున్నారు. స్వామీజీ మాత్రము ప్రశాంతము గానున్నారు. స్టేషన్‌లో స్వామీజీకి వీడ్కోలు ఇచ్చుటకు, శ్రీ వెణుగోపాలరెడ్డి, శ్రీ కృష్ణారావు, శ్రీ జూలూరు జగదీశ్వరయ్య, డి.ఐ.జి. శ్రీనివాసన్ (ఐ.పి.యస్. ఆఫీసర్), తదితర అనేక భక్తులు ఆతురతతో వేచియున్నారు. ఆ రోజులలో ప్రథమశ్రేణి తరగతిలో పయనించు వారు గొప్ప ధనికులు కాని, రాజకీయ నాయకులు కాని ప్రభుత్వ ఉన్నతాధికారులు కాని వుండేవారు. స్వామీజీ కూడా ఉన్నారు. వీరికి స్టేషన్ మాస్టర్ ప్రత్యేకంగా వసతి సదుపాయములు గమనించేవారు. కాలాతీతమైనందున, రైలు కదులుటకు సూచన ఇచ్చినారు. కాని రైలు ఇంజనులో ఏదో లోపము వలన కదలలేదు. ఇంతలోనే స్వామీజీ వచ్చి బండి ఎక్కినారు. రైలు కదలినది.

ఈ విచిత్ర సంఘటన గమనించిన స్టేషన్ మాస్టర్ శ్రీ జాకబ్ అను క్రిస్టియన్ అధికారి స్వామీజీకి దాసోహం అన్నారు. అప్పటి నుండి వారు ఎప్పుడు స్వామీజీ వచ్చిన ప్రత్యేకంగా స్వయంగా గమనించేవారు. ఇలాంటి సంఘటనలు వారి మహాత్యము నిరూపించేవి అనేకములు కలవు.

హైదరాబాద్ చిక్కడపల్లి వివేకనగర్ వాస్తవ్యులు స్వయంభూగా వెలసినట్టి ఆంజనేయ స్వామికి దేవాలయం నిర్మించినారు. 1967 అక్టోబర్‌లో శ్రీ చలపతిరావు (శ్రీ ప్రాతూరి గోపాలకృష్ణ మూర్తి, (ఇండియన్ బ్యాంక్) గారి అల్లుడు) గారి సహకారంతో **'హనుమాన్ చాలీసా'** శిలాపలకలు స్థాపించి స్వామీజీ చేత ఆవిష్కరణ చేయించినారు. స్వామీజీ ఆవిష్కరణ తరువాత **హనుమాన్ చాలీసా** పాడి పారాయణ విధిని, వివరించి చాలీసా పుస్తకములు పంచి సంకీర్తన చేసినారు. శ్రీ చలపతిరావు గారి ఇంటికి భిక్షకు వెళ్ళినారు. అచట ఒక దంపతులు వారి చిన్న అబ్బాయితో నమస్కరించి ఆశీర్వదించ మన్నారు. స్వామీజీ **హనుమాన్ చాలీసా** పుస్తకము ఇచ్చి శ్రద్ధగా నియమంగా పారాయణ చేసికొనండి అన్ని కష్టములు క్లేశములు తొలగిపోవునని చెప్పినారు. అబ్బాయి చాలీసా పుస్తకము రంగురంగుల చిత్రములతో ఆకర్షణీయంగా నున్నందున తండ్రి చేతి నుండి తీసికొని నోటితో కొరకడం అటూ ఇటూ తిప్పుతూ అమాయకంగా ఆడుకొంటున్నాడు. దంపతులు లెక్కచేయక స్వామీజీతో మాట్లాడుచున్నారు. స్వామీజీ ఆ తండ్రితో మీ దగ్గర వంద రూపాయల నోటు వుంటే ఇవ్వమన్నారు. వారు వెంటనే తీసి ఇచ్చారు. ఆ నోటును ఆ పిల్లవానికిచ్చి చాలీసా పుస్తకము తీసేసికొన్నారు. అబ్బాయి నోటును కొరుకుతూ నలిపేస్తున్నాడు. తండ్రి వెంటనే ఆ నోటును లాగుకొన్నారు. అబ్బాయి ఏడ్చి గొడవపెట్టినాడు.

అప్పుడు స్వామీజీ ఆ దంపతులతో మీకు వందరూపాయిల నోటుకున్న విలువ, ప్రాముఖ్యతనే ఎక్కువగా నున్నది. చాలీసా విలువను లెక్క చేయటం లేదని హెచ్చరించినారు. ఆ దంపతులు క్షమాపణ వేడుకొన్నారు. ఇలాగా స్వామీజీ ఛలోక్తిగా చాలీసా యొక్క విలువ మహత్యమును తెలియపరిచేవారు. స్వామీజీ ఒకసారి నరసరావుపేటలో శ్రీ రాచకొండ సుబ్రమణ్యశాస్త్రిగారి ఇంట్లో మేడపైన బస చేసియున్నారు. వారు హృదయ రోగముతో బాధ పడుచున్నారు. ఒకరోజు వారి పరిస్థితి విషమించినది. అప్పుడు శాస్త్రిగారు, స్వామీజీ మీరు యతీశ్వరులు. శరీరం త్యజించితే ఏమి చేయవలయునో తెలియదు అంటే స్వామీజీ కృష్ణలో నిమజ్జన చేయండి అన్నారు. దైవవశాత్తు

ఆపద తొలగిపోయినది. అప్పుడు, శాస్త్రిగారు అచట ఒక శివభక్తురాలు "శివ వాక్కు" అని చెప్పేవారి దగ్గరకు స్వామీజీని తీసికెళ్ళితే స్వామీజీ ఆత్మహత్య చేసుకొనవలెనని బావిలో దూకగా ఏదో ఒక శక్తి వారిని రక్షించిన సంఘటన వివరించి, అది నిజమౌనా కాదా? అంటే 'అక్షరాల నిజమన్నారు' స్వామీజీ. వారికి నీటి గండమున్నది చివరికి ఆ కారణంగా ప్రాణత్యాగము కలగునన్నారు.

శాస్త్రిగారి మనుమడు చి॥ సుబ్బారావు చిన్నతనములో చాలా అల్లరి చేసేవాడు, తల్లిని కొట్టేవాడు. అబ్బాయిని మందలించమంటే వారు ప్రేమగా నాయనా సంకీర్తనకు రమ్మంటే, 'నాకు శివుడంటే' ప్రీతి. శివ భజనలు చేస్తేనే వస్తానన్నాడు. సరే అని స్వామి అంగీకరించి, తీసుకెళ్లేవారు. ఒకరోజు స్వామీజీ 'నాయనా' ఎక్కడికి వెళ్ళినావంటే ప్రక్కనే ఉన్న ఆలయమునకు వెళ్ళినాను అన్నాడు. స్వామీజీ దేవుడు ప్రత్యక్షముగా నీ ఎదుట నుంటే దేవాలయం వెళ్ళి ఏమి చూచేదవన్నారు.

ఇలాగా వారు ఎవ్వరితోను ఎప్పుడు నేనే భగవంతుడని చెప్పలేదు. వారి ప్రభావము చేత, అబ్బాయి అల్లరి మానేసి బుద్ధిమంతుడై ఇప్పుడు హైకోర్టులో న్యాయవాదిగానున్నాడు. అతను స్వామీజీ నిజంగా దైవ స్వరూపమని భావించి సేవ చేస్తున్నారు. ఇలాగ చాలమంది భక్తులు స్వామీజీని ఆరాధించుతారు. స్వామీజీ కూడా అందరిని వాసుదేవ స్వరూపమని, ప్రతి ఒక్కరిని వాసుదేవ అని సంభోదిస్తారు. వాసుదేవుడంటే

"వాసనాత్ వాసుదేవస్య వాసితం తె జగత్రయం,

సర్వభూత నివాసోసి శ్రీవాసుదేవ నమోస్తుతే॥

"వాసుదేవ స్సర్వమితి – సమహాత్మాసు దుర్లభః" అని వివరించినారు. ఇలాంటి భావన కలవారు చాలా అరుదు. స్వామివారి పరిచయం కలిగిన వారు పరస్పరంగా ఏ తారతమ్యము లేకుండా **"వాసుదేవ"** అని సంభోదిస్తారు. **"హరేరామ"** అంటారు. ఒకసారి గుంటూరులో సంకీర్తన చేయుచుండగా, "స్వామీజీ మేము పిల్లలకు 'భగవద్గీత' నేర్పుతున్నాము, పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ఇచ్చుచున్నాము. మీరేమైనా ఈ ఉద్యమములో సలహా ఇస్తారా?" అంటే మంచిది మీరు మంచి పనే చేస్తున్నారు, కాని దానితో పాటు వారికి నిత్యము తల్లితండ్రులకు, పెద్దలకు, గురువులకు నమస్కారము చేయమని నేర్పుచున్నారా, అంటే వారికే ఆ సంస్కారము లేదు అన్నారు. అయితే ఇప్పటి నుండి మీరు ఆచరించి పిల్లలకు నేర్పండి అన్నారు. వారి

భక్తి అలాంటి ఆదర్శప్రాయమైనది. స్వామీజీ, జిల్లెళ్ళమూడి అమ్మగారి ఒడిలో పడుకొని **'రామకృష్ణ పరమహంస'** లాగా పసి బాలుడిలాగా ఆడుకొన్నారు. అమ్మ తినిపిస్తే తిన్నారు.

స్వామీజీ అనేక మంది మహాత్ములు, సాధు సత్పురుషుల దర్శనము, ఆశీస్సులను పొందినారు. జ్యోతిర్ మఠము శంకరాచార్యులు, శ్రీకృష్ణ బోధానంద వారిని దర్శించి 'నామ' సాధన గురించి ఉన్నతమైన మార్గము తెలుసుకొని ఆచరించి భక్తులను ఆచరింపచేసి తరించినారు. శృంగేరి పీఠాధిపతి శ్రీ భారతీతీర్థ స్వాములవారికి తాను రచించి గానము చేసిన **"గంగాధరా హరా"** అనే భజనను వినిపించి మరపురాని స్థానము పొందినారు. స్వామీజీ సిద్ధి పొందిన తరువాత, ఒక భక్త బృందము శ్రీభారతీ తీర్థస్వామి వారితో మేము శ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వాముల వారి శిష్యులము ఆశీర్వదించమంటే వారు **"గంగాధరా హరా"** అనే భజన పాడమంటే గానము చేసి వారి మెప్పులను పొందినారు. శ్రీమతి రాణిలలితా దేవి స్వామీజీ వారిని దక్షిణ ప్రాంతములో తీర్థయాత్ర తీసికెళ్ళినారు. కుర్తాళం పీఠాధిపతిని, తిరువనంతపురములో శ్రీ అభేదానందస్వామి వారిని, ఇంకా అనేక పుణ్య తీర్థములను మహత్ములను దర్శింపచేసినారు. అభేదానంద స్వామి వారి ఆశ్రమములో అనేక సంవత్సరములుగా **'హరేరామ'** నామము అఖండముగా నిరామయముగా నిరంతరము జరుగుచున్నది. అటులే 'శ్రీ శివానంద ఆశ్రమము'లో కూడా నిరామయంగా నిరంతరము జరుగుచున్నది. అందులో పాల్గొని స్వామీజీ నామం పాడి తన్మయులను చేసారు.

కేరళలో శ్రీ పప్పా రామదాసు గారు స్థాపించిన "ఆనందాశ్రమము"లో స్వామీజీ సంకీర్తన చేసి **'హనుమాన్ చాలీసా'** పాడి వారికి పరిచయం చేసినారు. అప్పుడు పప్పారామదాసు గారి ప్రియ శిష్యురాలు మాతాజీ కృష్ణాబాయి 'నామ సాధన'లో పూర్ణ స్థితి పొందిన మహనీయురాలి ఆశీస్సులు పొందినారు. అప్పటి నుండి ఆశ్రమములో **'హనుమాన్ చాలీసా'** ప్రవేశపెట్టినారు. వారు స్వామీజీని **'హనుమాన్ చాలీసా'** స్వామి అని సంబోధిస్తారు. స్వామీజీ 'ఆనందాశ్రమము' గురించి తన భక్తులందరికి ఆ ఆశ్రమములో ఆనందము తప్ప వేరేదేమి లేదు తప్పక వెళ్ళి దర్శించిరండని చెప్పేవారు. ఆ ఆశ్రమము ప్రేమ, ఆదరము, సేవకు ఆటపట్టైనది. అచట డబ్బు ప్రసక్తే లేదు. ఎవరు వచ్చినా ఆదరించి, వసతి భోజన సదుపాయములు సమకూర్చుతారు. అచట పప్పారామదాసు గారి సమాధి మందిరములో

'శ్రీరామ జయరామ జయజయరామ' అనే నామమును భజనలు జరుగుచుండును. అచట పిల్లలకు ఉచిత విద్యా, బీదలకు వస్త్రములు, అన్నదానము జరుగును. ఉచిత వైద్యవసతి కలదు.

శ్రీలప్రభుపాద ఎ.సి. భక్తి వేదాంత స్వామి **"రాధకృష్ణ అవతారులైన చైతన్య మహాప్రభు"**పరంపరకు చెందినవారు. **'స్వామి వివేకానంద'** అమెరికాలో పర్యటించి మన ఆధ్యాత్మిక జ్ఞానమును వెదజల్లినట్లు అమెరికాలో "ISKON" అనే సంస్థను స్థాపించి **'భగవత్‌గీత, భాగవతము, కృష్ణనామము'**ను, ప్రచారము చేసినారు. వారు అనేకచోట్ల ప్రవచనములు చేసి అమెరికా దేశస్తులను తన అనుచరులుగా మార్చినారు. వారు హైదరాబాద్‌లో ఆబిడ్స్‌లోని రెడ్డి కళాశాల ఆవరణములో ప్రసంగించినారు. స్వామీజీ వారి దర్శనము చేయించమంటే శ్రీ కాసోజి సత్యనారాయణ గారు తన కారులో తీసికొనిపోయి 'భక్తి వేదాంత స్వామి' వారితో పరిచయము చేయించినారు. వారిరువురు వారికే సాటి. వారు ఉభయులు చాలసేపు నామ సాధనలో పొందినటువంటి అనుభవములను వ్యక్తపరచినారు. స్వామీజీకి వారు చాలా వినమ్రులై గౌరవ మర్యాదలు చేసినారు.

ఈ విధముగా స్వామీజీ అనేకమంది మహాత్ముల దర్శనము మెప్పులు బడసినారు. శ్రీరామకృష్ణ పరమహంస వారి మఠము సికింద్రాబాద్ మార్కెట్ వీధిలోనున్నపుడు అచట సంకీర్తన చేసినారు. మఠము యొక్క అధ్యక్షుడు వేదికపైన లేచి స్వామీజీకి సాష్టాంగ ప్రణామము చేసి తనకు గల అపోహ తొలగినదని చెప్పిరి. వారు ఇంత వరకు నామ సంకీర్తన చాల చిన్నమెట్టు జ్ఞానసాధనే గొప్పది అని భావించేవారు. ఆనాటి నుండి అన్ని సాధనలు ఒక్కటే. ఏది ఎక్కువ తక్కువ కాదని అవగాహన కలిగినదని తెలిపారు. ఈ విధముగా స్వామీజీ అన్ని సాధనలలో పొందవలసిన సాధ్యము నామమే. సాధన కూడా నామమే అని తెలిపేవారు. 'కలియుగములో భగవన్నామ సంకీర్తనము ఒక్కటే తరుణోపాయము' అని అనుభవ జ్ఞానముతో వక్కాణించి చెప్పేవారు.

ఏలూరు గీతా భవనములో 16-3-1971 నుండి 24-3-1971 వరకు సప్తాహము నిర్వహించినారు. 16-2-1972 నుండి 23-2-1972 వరకు హైదరాబాద్‌లోని షాపుర్‌వాడి భవనములో సప్తాహము చేసినారు. సప్తాహములో 'దివ్య జీవన' సంఘము వారి సమావేశము జరుపుకొన్నారు. అచట ఒక ముఖ్య సభ్యుడు దివ్య జీవన సంఘము గురించి తయారు

చేసిన కరపత్రములను స్వామీజీ నామము చేయుచుండగా పంపిణీ చేయుచున్నాడు. ఇది గమనించి స్వామీజీ వేదికపైనుండే వలదని సూచించినారు. అతనికి నామముపైన ఆసక్తి, శ్రద్ధ లేదు. అతను లోపలికి వచ్చి 'నామము' ఆనందముగా వినుచున్న భక్తుల మధ్య కూర్చోని కరపత్రములను పంచుచున్నాడు. స్వామీజీకి సంకీర్తన చేయునప్పుడు ఏ మాత్రము విక్షేపణ కలిగిన సహించరు. ముచ్చట్లు కబుర్లు కఠినముగా నిషేధించేవారు. అలాంటి వారిని బయటకు వెళ్ళిపోమ్మని సూచించేవారు. వెదిక పై నుండి ఆంజనేయ స్వామిలాగా దూకి ఆ కరపత్రముల కట్టను లాగి బైటకు విసిరేసి బసకు వెళ్ళిపోయినారు.

స్వామీజీకి సంకీర్తనలో బ్యాచీ చేసే భక్తులకు ఆదర్శనగర్ కాలనీలో ఒక దాత యొక్క భవనములో, భోజనము వసతి ఏర్పాటు చేసినారు. సంకీర్తనకు వచ్చేటప్పుడు తొందరలో, శ్రీమతి మీనాక్షమ్మ, శ్రీమతి చిన్నమ్మ (సీతామహాలక్ష్మి) నీళ్ళ పంపు కట్టివేయకుండా వచ్చేసినారు. అటులే ఇతర భక్తులు, దీపములు, పంకాలు ఆర్పకుండ, గది తలుపులు సరిగా మూయకుండా వచ్చినారు. దానితో భవనము పైన వున్న నీళ్ళటంకీ కాలీ అయిపోయినది. స్వామీజికి స్నానానికి నీళ్ళులేక యిబ్బంది కలిగినది. అప్పుడు, జరిగిన సంగతి తెలిసి, శ్రీమతి మీనాక్షమ్మ, బ్యాచీలవారిని కోపపడ్డారు. మీనాక్షమ్మకు నీవు అందరికి నాయకురాలవై యుండి అశ్రద్ధ చేసినందుకు నీకు ఈ పూట భోజనము లేదని శిక్ష విధించినారు. ఆమె స్వామీజీ పాదాలపై పడి క్షమాపణ కోరినది. ఎవరో దాత ఉదారముగా అన్ని వసతులు గల భవనము భక్తుల సౌకర్యము కొరకు ఏర్పాటు చేస్తే దాని విలువ ఎవ్వరు లెక్కచేయలేదు. తరువాత స్వామీజీకి భిక్ష రామదాసు తెచ్చిపెడితే మీనాక్షమ్మను రమ్మని తనతో భిక్ష చేయమన్నారు. ఆమె నేను అపరాధి కాబట్టి, శిక్ష అనుభవించుతాను. ఇక మీదట ఎప్పుడు అపరాధాలను చేయను అని చాల పశ్చాత్తాపము వెల్లడించారు. మరునాడు స్వామీజీ సంకీర్తనకు బయలుదేరినారు.

ప్రతిరోజు కారు వచ్చేది. కాని ఆ పూట రాలేదు. **వాసుదేవ** అంటూ నడచి వస్తున్నారు. మార్గ మధ్యములో కరపత్రములు పంచిన అతను తన కారులో వస్తూ, ఆపి స్వామీజీకి పాదాభివందనము చేసి, క్షమించమని, తన కారులో రమ్మని ప్రార్థించారు. సరే అని స్వామీజీ కారు ఎక్కి వెళ్ళినారు. ఇలాంటి తప్పులు చేయకు. భక్తులకు భగవన్నామ స్మరణలో విక్షేపము

కలిగించుట నామాపరాధము అని హితబోధ చేసినారు. మార్చి 1972 లో రెండవ సారి గీతా భవనములో ఏలూరులో సప్తాహము చేసినారు. వసతి, భోజనము కన్యకాపరమేశ్వరి సత్రములో. ఒకరోజు శ్రీ గుండుగోలను ఈశ్వరరాజు గారు భార్యతో వచ్చినారు. స్వామీజీకి ఆరోగ్యము సరిగా లేనందు వలన చప్పటి సాత్విక ఆహారము తీసుకొనేవారు. ఈశ్వరరాజుగారి భార్య స్వామీజీకి, శుద్ధమైన ఆవు పెరుగు, ఆవునేతితో చేసిన తీపి పదార్థాన్ని ఇచ్చి, మీ గురించి స్వయముగా చేసినాము స్వీకరించండని ప్రార్థించినారు. స్వామీజీ అందులో కొద్దిగా తీసుకొని ప్రక్కన కూర్చున్న భక్తులకు పంచినారు. 'స్వామీజీ మీకని ప్రత్యేకముగా తెచ్చినాము, ఇతర భక్తులకు వేరే ఏర్పాటు చేసినాము' అన్నారు. నాకు ఇచ్చినది నాదే కదా. నా వస్తువులు నా ఇచ్ఛానుసారం వాడుకొనేందుకు నాకు స్వతంత్రమున్నది. మరి మీ ప్రమేయమేమున్నదని హెచ్చరించినారు. ఇతర భక్తులు ఆనందించితే నాకు ఆనందము అన్నారు. ఇలాగ స్వార్థరహితమైన విశాల భావమును వ్యక్త పరచినారు.

స్వామీజీకి వంత పాడటానికి, ముఖ్యముగా వేదికపై, శ్రీ యలమందయ్య మాస్టరు, పద్యాల వెంకటేశ్వరులు, శ్రీరామ్ (కారంచేడు రామిరెడ్డి మాస్టరు), రామదాసు, గాత్ర సహకారము అందించేవారు. ఒక సప్తాహములో రాత్రి బ్యాచీవారు ఇద్దరు కుర్రాళ్ళను వుంచి, రెండవ ఆట సినిమాకు వెళ్ళిపోయినారు. ఇంతలో నామము వినిపించటము లేదు ఏదో గురక వినిపించుట గమనించి వెంటనే వచ్చి మైకు తీసుకొని, హార్మోనియమ్ వాయించుతు నామము పాడసాగారు. భక్తులందరు స్వామీజీ గొంతు విని లేచివచ్చి బ్యాచీలో కూర్చొన్నారు. బ్యాచి సమయము ముగిసినది. తరువాత బ్యాచీ వారికి అప్పగించి తన గదికి వచ్చి విశ్రాంతి తీసుకొన్నారు. ఉదయము జరిగిన సంగతి తెలుసుకొని కార్యకర్తలను పిలిచి ఆ రాత్రి బ్యాచీ వారికి ఛార్జీలు ఇచ్చి పంపించమన్నారు. వారి బ్యాచీ వేరే బృందము వారికి అప్ప చెప్పినారు. సంకీర్తనపరులు ఇలాంటి అపరాధములను చేయవలదని హెచ్చరించినారు. ఒకసారి సప్తాహములో భక్తులు భోజనము చేసి విస్తళ్ళను వదలివెళ్ళినారు. రెండవ పంక్తికి భక్తులు వేచియున్నారు. ఎవ్వరు ఎంగిలి విస్తళ్ళను తీయలేదు. ఒక భక్తురాలు తీస్తూవుంటే స్వామీజీ గమనించి, తన శాలిని పరచి ఆ విస్తళ్ళని ప్రోగుచేసి మూటకట్టి తీసుకొనిపోయి చెత్తకుండిలో

వేసి, ఎంగిళ్ళపైన దొరలి ఆనందించినారు. భగవన్నామము చేసే భక్తులు భగవంతునితో సమానమని, వారి సేవే భగవత్‌సేవ అని తెలిపేవారు.

ఇంకొక సప్తాహములో శ్రీరామ్ "బుర్ర కథ" బాణీలో నామము పాడినారు. స్వామీజీ విని వారిని ఆ బాణీలో పాడవలదని కబురంపినారు. భక్తులంతా ఇదేదో కొత్త రాగము బాగున్నదని నేర్చుకొని బ్యాచీలలో పాడుచున్నారు. స్వామీజీ ఆరోజు రాత్రి భిక్ష చేయలేదు. ఎందువలన అని అడిగితే వారు నాకు అహంకారము వచ్చినది, నా మాట అందరు వింటారని, కానీ పరాభవము కలిగినది కాన నాకు శిక్ష వేసుకొన్నాను అన్నారు. ఈ విధముగా వారు భక్తులకు గుణపాఠము మనస్సుకు శాశ్వతముగా హత్తుకొనేలాగ నేర్పినారు. ఒంగోలులో ఒకసారి సూర్‌దాసు గారు (అంధుడు) నాగస్వరము బాణీలో పాడుచుండగా పాము వచ్చి పడగవిప్పి సూర్‌దాసు ముందు ఆడుచున్నది. భక్తులందరు భయపడి దూరముగా వెళ్ళి చూచుచున్నారు. ఇంతలో స్వామీజీ నెమ్మదిగా వచ్చి సూర్‌దాసు చేతి నుండి హార్మోనియమ్ లాగుకొని బాణీ మార్చి పాడసాగారు. పాము వెళ్ళిపోయినది. అప్పటి నుండి స్వామీజీ 'బుర్రకథ, నాగస్వరము, సినిమా రాగములను నిషేధించినారు. ఎందుకు ఆ బాణీలతో పాడకూడదని ప్రశ్నించితే, అవి భక్తుల మనస్సును భగవన్నామము నుండి పెడదారి పట్టించి విషయ చింతలో పడవేస్తుందన్నారు. భక్తులు ప్రమాదమునకు గురి అవుతారు అన్నారు. శ్రీమతి పద్మ అనే మంచి సంకీర్తనపరురాలు వుండేది. ఆమె భర్త చక్కగా ఢోలక్ వాయించే వారు. స్వామీజీకి కూడా వాయించేవారు. శ్రీమతి పద్మకు, శ్రీ సూర్‌దాసు గారికి, పద్యాల వెంకటేశ్వరుల గారికి, స్వామీజీకే పూలమాలలు వేస్తారు, మాకెవ్వరు వేయరు, మేమేమి తక్కువ అని భావన కలిగినది. స్వామీజీ ఎదుట కపటము దాగదు. పూలమాలలు వేయడానికి ఎవ్వరైనా వచ్చిన మొదట ఈ భక్తులకు వెయండని వేయించే వారు. తనకు వేసినవి కూడా తీసి సూర్‌దాసు మెడలో వేసేవారు, సూర్‌దాసు మెడలో పూలమాలలు నిండి పోయినవి. వారు తీయడానికి ప్రయత్నించితే, స్వామీజీ, నాయనా ఇవి భూషణము తీయకూడదు. ఇప్పుడు మీరు చాలా బాగున్నారంటే, వారు అప్పటి నుండి స్వామీజీపైన ఈర్ష్య పడటము మానివేసినారు. స్వామీజీ అందరికి నిష్కపటముగా ప్రతి నమస్కారము **'వాసుదేవ'** అంటూ చేసేవారు. సప్తాహములలో స్వామీజీ కొన్ని నియమములు పెట్టేవారు. పాల్గొను భక్తులకు నిరంతరము నామము వినబడుచుండవలెను. సర్వావస్థ సర్వసమయాల్లో

అందరికి వినబడుచుండవలెను. భక్తులు ఇంటి కబుర్లు వంటి కబుర్లు, విమర్శలు, వ్యర్థ ప్రలాపములు మాని మనస్సును నామము నందు నిమగ్నము చేయవలెను.

భోజన సమయములో తప్పక నామము ఒకరి తరువాత ఇంకొకరు పలుకుచుండవలెను. వడ్డించువారు కూడా నామము పలుకుచు వడ్డించవలెను. ఈ విషయములో కొందరు స్వాములు కూడా అవధూతేంద్ర స్వామి వారితో, మా కడుపులు నిండవయ్యా మీరు చేసుకుంటే చేసుకోండి, మమ్ములను ఎందుకు నిర్బంధ పెడుతారు' అని పోట్లాడేవారు. మన పూర్వీకులందరు సాధు సత్పురుషులు భగవన్నామ మహిమ తెలిసినవారు, శాస్త్రములో ఆదేశించిన దానిని పాటించేవారు.

'మౌనేన సుఖేన భోక్తవ్యం' ఇచట మౌనమంటే, ప్రపంచ విషయముల చింత లేకుండుట - హరి చింతనలో మనస్సు నిలుపుట, అందుచేత దేహబుద్ధి ప్రబలముగానున్న సమయము నందు భగవన్నామ స్మరణ చేసిన మనోమాలిన్యములు తొలగి దోష నివృత్తి అగును. మనము తిను ఆహారము భగవంతునకు నివేదన చేసిన అది భగవత్ప్రసాదమగును. ప్రసాద భావముతో సేవించిన సత్వగుణము వృద్ధి చెందును. పరిణామములో మోక్ష ప్రాప్తి కలుగునని స్వామీజీ వక్కాణించి చెప్పినారు. వారు ఆచరించి అనుచరులను ఆచరింపజేసినారు. ఇది వారి యొక్క గొప్పతనము ప్రత్యేకత. సౌ॥ కోకిలా బహెన్ అనే భక్తురాలు తమ ఇంటికి స్వామీజీని భిక్షకు ఆహ్వానించినది. స్వామివారు "భోజన్? భజన్ నహీం హై క్యా?" అన్నారు. భక్తురాలు తప్పక భజన చేసెదమన్నారు. "భజనముందా? భోజనముందా?" అన్నారు. భజన ముందైతే భక్తులకు కూడా ప్రసాదము ఏర్పాటు చేయవలెను, లేని యడల, పండో ఫలములో సరిపోవునన్నారు. భక్తురాలు భజన ముందు చేసెదమని రెండు కారులు పంపినారు. ఇంకా రెండు కార్లలో భక్తులతో వెళ్ళినారు. ఆ భక్తురాలు అందరికి ఘనముగా విందు చేసినది.

26-1-1975 నుండి 2-2-1975 వరకు భద్రాచలములో అత్యంత వైభవముగా **'హరేరామ'** అఖండ నామ సప్తాహము నిర్వహించినారు. రాముల వారి ఆలయ అర్చకులు పరివారమంతా స్వామీజీ నామములో తన్మయులై ఉన్నారు. భక్తులు, అధికారులు ఆలయములో ఎవ్వరు లేరే అని ప్రశ్నించితే, అర్చకులు, పరివారము వారు రాములవారు ఇచట ప్రత్యక్షముగానున్నారని తెలిపినారు. అటువంటి అనుభూతిని స్వామీజీ కలుగజేసినారు. అప్పటికే

స్వామీజీ వారి ఆరోగ్యము క్షీణించియున్నది. ఏప్రిల్ 1975 లో శ్రీశైలములో ఆఖరి సప్తాహము నిర్వహించినారు. ప్రతి సప్తాహములోను నగర సంకీర్తన చేసేవారు.

చివరి దశలో వారు 26-5-1975 న హైదరాబాద్ - శాంతీనగర్ కాలనీలో ఒక ముఖ్య భక్తుని గృహము నందు సంకీర్తన చేసినారు. అచట వారు తారస్థాయిలో **"రుద్రాష్టకము"** అద్భుతముగా పాడినారు. నాలుగు శ్లోకములు పాడిన తరువాత వారికి గుండె నొప్పి వచ్చి లేచి నుంచున్నారు. "సార్బిట్రెట్" అనే మాత్ర తీసికొని కొంత సేపు నించొని వున్నారు. రెండు నిముషములు "కృత్రిమ శ్వాస క్రియ" మేము చేసినాము. వాసుదేవుని కృప వలన నెమ్మదిగా శ్వాస క్రియ జరుగసాగినది. స్వామీజీ కూర్చోని మరల హార్మోనియమ్ తీసుకొని అదే శృతిలో మిగిలిన నాల్గు శ్లోకములు పాడి **"శంకరశివా శంకరశివా శంభో మహదేవ శంకర శివా"** అనే నామముతో ముగించినారు. ఏ భజన పాడిన, స్తోత్రములు పాడిన, దానికి అనుగుణమైన నామమును జోడించి పాడేవారు. దానితో వాటికి జీవము వచ్చేది. ఈ పద్ధతి వేరేవ్వరు అవలంబించలేదు. మరునాడు నుండి వారు మేడ దిగలేదు. వారి గదిలోనే సాయంకాలము ఒక గంట కీర్తన చేసేవారు.

10-6-75 న చివరిగా సాయంకాలము సంకీర్తన చేసి వేకువ ఝామున నిర్యాణము చెందినారు. కేవలము అరుదుగా కొందరు మహా పురుషులలో మహాత్ములకు 'బ్రహ్మ రంధ్రము' ద్వారా ప్రాణము ఉత్క్రమించి పునరావృత్తి లేని స్థితి చెందును జీవి. ఆ మహత్ భాగ్యము స్వామివారికి కలిగినది. స్వామీజీ చివరిదశలో శ్రీ సత్యనారాయణ దంపతులు క్రైస్తవ మత సంస్థ వారితో విదేశీ పర్యటనలో నున్నారు. స్వామీజీ సిద్ధి పొందినపుడు శ్రీ సీతారామయతీంద్రుల పుత్రుడు శ్రీ లక్ష్మణ యతీంద్రులు దైవవశాత్తు ఊరిలోనున్నారు. కబురు తెలిసి వచ్చినారు. అవధూతలకు యతీశ్వరులకు గతించినపుడు మైల సూతకము లేదు. వారికి యోగ పట్టా కట్టి కూర్చోపెట్టి మంచినీళ్ళతో వేదఘోషతో అభిషేకము చేసి వారిని భూస్థాపన చేసి సమాధి నిర్మించవలెను. స్వామీజీ ఇచ్ఛానుసారము జలసమాధి కృష్ణా నదిలో చేసినారు.

10-6-75న వారి స్థితి ఆందోళనకరముగా నుంటే డాక్టరు వెంకటరెడ్డి (ఎం.డి.), డా॥ పూర్ణచంద్రరావు (ఎం.డి.) మరి కొందరు భక్తులు వుంటామంటే అవసరము లేదు అని, వారు ఒంటరిగానే వున్నారు. స్వామీజీ ఏలూరు గీతా భవనములో 1972 లో జరిగిన సప్తాహములో హైదరాబాద్

నివాసి ఐన భక్తునితో నీవు వివాహము చేసికొననిచో నీ గృహమునందే ప్రాణము త్యాగము చేసేదనని సూచన చేసి యుండిరి. అది రుజువైనది. ఆ భక్తుని తండ్రి 19-4-1975 చైత్ర శు॥ అష్టమి రోజున గతించినారు. వారి వైకుంఠ సమారాధనకు స్వామీజీ నడచివచ్చి భిక్ష చేసి వెళ్ళినారు. యతీశ్వరులు ఇలాంటి కార్యములకు రారు. ఐనా వారు ఆ భక్తుని పైగల అభిమానము చేత వచ్చినారు. అంతకు ముందు స్వామీజీ ఆ భక్తుని ఇంట్లో అనేక పర్యాయములు భిక్ష చేసినారు. స్వామీజీ శ్రీ కె. సత్యనారాయణ గారి ఇంట్లో నున్నప్పుడు ఆ భక్తుని ఇంట్లో రామదాసును భిక్ష చేయమని చెప్పినారు. సత్ పురుషుల యొక్క సేవా భాగ్యము లభించడము దుర్లభము. భద్రాచలములోను మరికొన్ని చోట్ల, వారు మహాత్ములైన వారికి అంతా వర్తమానమే భూత భవిష్యత్‌లు లేదు. వారికి తమ చావు గురించి తెలుసును. వారికి చావు అంటే భయము లేదు, అని తెలిపినారు. విజయవాడ శంకరమఠములో అచటి భక్తుల దర్శనార్థమై వుంచి, పెద్ద లాంచీలతో నామ సంకీర్తన చేయుచు కృష్ణలో నిమజ్జనము చేసినారు. శ్రీ కోడూరు వెంకటరత్నం (రమణాశ్రయులు) శ్రీ నీలు (అమెరికా దేశస్తుడు - రమణాశ్రయ శిష్యుడు) రామదాసు ఇత్యాది ముఖ్య శిష్యులు, దగ్గర లేరు. చివరి మాటగా చెప్పాలంటే స్వామీజీ ఒంటరిగా వచ్చారు. ప్రపంచము యందు ఇసుమంతైన, రాగ ద్వేషములు, అహంకార మమకారములు లేక, ఎంతోమంది భక్తులను ఉద్ధరించి, ఆపత్తుల నుండి రక్షించి, మోక్షమునకు చక్కటి రాజబాట సూచించి, చివరికి ఒంటరిగానే నిష్క్రమించినారు. వారికి ఆశ్రమము నిర్మిస్తాము అంటే ఈ శ్రమ వద్దని, సన్యాసాశ్రమము తీసుకుంటే మరల 'ఆ శ్రమ' లో పడవేస్తారే అని చమత్కారముగా చెప్పి, మీకు 'రామ నామము కావాలంటే నా దగ్గరకు రండి' లేకపోతే మీ ముఖములు నాకు చూపకండి" అని అనేవారు. వేయేల ఇలా వారి గురించి చెబుతూ పోతే ఎన్ని గ్రంథములైన చాలవు.

అవధూత సూక్తులు:

1. ధర్మరక్షణ వల్లనే ఆనందం వస్తుంది. సుఖ సంతోషాలు డబ్బుతో వస్తాయేమో కాని ఆనందం రాదు. ఆనందమయో బ్రహ్మ - దేవుడి సేవలోనే ఆనందం. (సత్య స్వరూపుడు శ్రీహరి).
2. వాడికి ఉంది నాకు లేదు అనే ఏడుపు మానేయి. మానేయకపోతే అసూయ, అశాంతి, అనారోగ్యం వల్ల జీవితమంతా ఏడుపే మిగులుతుంది.
3. అసూయా, చింతనే అనారోగ్యానికి కారణం. భగవత్ చింతన మోక్షానికి కారణం. "హరి చింతనే నిశ్చింత".

4. ఎదుటివాడి పని సులభం, నా పని కష్టం అనుకోవడం అజ్ఞానం. నీ కర్మానుసారమే నీకు ఫలితం వస్తుంది. ఎదుటి వారిపై అసూయ ద్వేషాలు నీ పతనానికే కారణమౌతుంది.
5. నీకు ఆస్తులు, ధనం ఉందని మురిసిపోకు. స్వామి సంకల్పం లేకపోతే అవి నీకు అక్కరకు రావు, అవి ఉన్నా లేనట్లే. నీవు వాటి కాపలాదారువు (వాచ్‌మెన్) మాత్రమే అవుతావు.
6. 50% సంపాదన ధర్మ రక్షణకై వినియోగిస్తేనే ఆరోగ్యం, శాంతి కలుగుతాయి. లేకపోతే నీ సొమ్ము డాక్టర్లపాలే. అర్థంతోటే అనర్థాలు కలుగుతాయి. (అర్థం అనర్థం భావయ నిత్యం).
7. దానధర్మాలు చేయక ఎన్ని పూజలు, వ్రతాలు, స్తోత్రాలు, పారాయణాలు, సహస్రనామాలు, సుప్రభాతాలు, దేవాలయ దర్శనాలు చేసినా వ్యర్థమే.
8. జీవితం అశాశ్వతం, ఎప్పుడు పోతుందో తెలియదు. కావున ఇప్పుడే దాన ధర్మాలు చేయడం నేర్చుకో.
9. తన సొమ్ము దాచుకొని ఇతరుల విరాళాలతో ధార్మిక కార్యక్రమాలు చేయువాడు మూర్ఖుడు.
10. నేను ఒప్పు (correct), నీవు తప్పు (wrong), నా ఆలోచన సరి అయినది. నేను చేసే పని సరి అయినది. నేను చెప్పేదే శాస్త్రం అనడం ధుర్యోధన, రావణ, హిరణ్యకశిపుడు, కంసుల ప్రవృత్తి వంటిది. కావున భగవద్గీత, భాగవతములను గురుముఖతా సేవించు.
11. నీవు పని చేయడం, చేయించుకోవడం చేతకాకనే ఎదుటి వారిని నిందిస్తావు. కార్యసిద్ధికై ఎవ్వరిని నిందించకు. పని కాకపోతే అది నీ అసమర్థత అని గ్రహించు.
12. శ్రీమద్భాగవత భాష అర్థమైతే నీ కొచ్చిన భాష తప్పని తెలుసుకుంటావు.
13. స్వామి రోజుకు 24 గంటల కాలం ఇచ్చాడు. స్వార్థంతో అనుభవించడానికి 24 గంటలు వాడుకోకు. కనీసం రెండు గంటలైనా ధర్మరక్షణకై స్వామి కార్యంకై వినియోగించు.
14. న్యాయ అన్యాయములు, ధర్మం అధర్మములు అందరికి తెలుసు. నిత్య జీవితంలో ఆచరించిన వారే ముక్తికి అర్హులు, ముక్తపురుషులు. (సత్యం పలుకువారికి శ్రీహరి ప్రత్యక్షంబగు.)
15. కామ, క్రోధ, లోభ, మద, మాత్సర్యములు పోవాలంటే నిరహంకారంతో గురు, సాధు, సత్‌పురుషుల సేవ చేయవలెను.

16. ఇలలో సాటిలేని నామమునకు వెలకట్టి అమ్మినవాడు కొన్నవాడు రౌరవాది నరకముల వాత పడును.

స్వామీజీ వారు అన్ని సప్తాహములలోను, సంకీర్తన కార్యక్రమములందు, మంగళాచరణగా ఈ శ్లోకములు పాడేవారు.

"నామ సంకీర్తనం యశ్య, సర్వ పాప ప్రణాశనమ్ ।
ప్రణామో దుఃఖ శమనః, తం నామామి హరింపరమ్ ॥ 1
యత్ఫలం నాస్తి తపసా, న యోగేన సమాధినా ।
తత్ఫలం లభతే సమ్యక్, కలౌ కేశవ కీర్తనాత్ ॥ 2
నాస్తి నాస్తి కలౌ నాస్తి, హరినామ వినాగతిః ।
తస్మాద్యత్నేన జప్తవ్యం, హరేర్నామైవకేవలమ్ ॥ 3
హరేర్నామ హరేర్నామ, హేరేర్నామైవ కేవలమ్ ।
కలౌ నాస్త్యేవ నాస్త్యేవ, నాస్త్యేవ గతిః రన్యథా ॥ 4
తృణాదపి సునీచేన, తరోరపి సహిష్ణు నా ।
అమానినా మానదేన, కీర్తనీయస్సదా హరిః ॥ 5
ఆపదా మపహర్తారం, దాతారం సర్వసంపదామ్ ।
లోకాభిరామం శ్రీరామం, భూయో భూయో నమామ్యహమ్ ॥ 6
చేతులారంగ శివుని పూజింపదేని, నోరు నొవ్వంగ హరికీర్తినుడువదేని ।
దయయు సత్యంబు లోనుగా దలపదేని, కలుగ నేటికి? తల్లులకడుపుచేటు॥ 7
శ్రీనాయక నీ నామము నానా భవరోగ కర్మ నాశమునకు ।
విజ్ఞానం బగు నౌషధమిది కానరు దుష్టాత్ములకటా కంజదళాక్ష ॥ 8
ఎరిగిన వారల మనుచును కొరమాలిన ఎరుకలెరిగి కొందరు
నీపేరెరిగియు తలపకనొల్లరు పరతురభోగతుల జాడ పద్మదళాక్ష ॥ 9
అతి పాపకర్ములైనను సతతము నారాయణాఖ్య శబ్దము మదిలో ।
వితతంబుగ వరియించిన, చతురుల కొనియాడ కమల సంభవువశమే ॥ 10
నీపాద కమల సేవయు నీపాదార్చకుల తోడి నెయ్యమును నితాంత
అపార భూతదయయును తాపస మందార నాకు దయ సేయగదే ॥ 11
కాయేన వాచా మనసేంద్రియైర్వా బుద్ధ్యాత్మనావా ప్రకృతే స్స్వభావాత్ ।
కరోమి యద్యత్సకలం పరస్మై నారాయణాయేతి సమర్పయామి ॥ 12

శ్రీ అవధూతేంధ్ర సరస్వతి స్వామీజీ ప్రముఖ శిష్యులు:

1. కీ॥శే॥ శ్రీ జూలూరు జగదీశ్వరయ్య గారు సికిందరాబాద్.
2. శ్రీ వేణుగోపాలరెడ్డి గారు, సికిందరాబాద్.
3. కీ॥శే॥ శ్రీ బయన అబ్బయ్య గారు విజయవాడ.
4. కీ॥శే॥ మట్టిపూడి వీరయ్య గారు, మట్టిపూడి.
5. కీ॥శే॥ శ్రీమతి మీనాక్షమ్మ, భర్త గురుస్వామి మొదలియార్, భీమవరం.
6. శ్రీ యాయవరంజ్యోతిష్యుల కె. చంద్రశేఖర్ గారు, 40, గాయత్రీనగర్, (హుడా మైత్రీవనం) ఎస్.ఆర్.నగర్ పోస్ట్, హైదరాబాదు- 38. మొబైల్: 9491398408, 040-23735008.
7. శ్రీ ముదుగంటి రామశర్మ మరియు సర్వమహాలక్ష్మి గార్లు, గాంధిపార్కు, గార్ల, ఖమ్మం జిల్లా - 507 210. మొబైల్: 9440430035.
8. కీ॥శే॥ కాసోజి సత్యనారాయణ గారు, వారి కుమారులు నిరంజన్, అశోక్ 3-6-147/3, హిమాయత్‌నగర్, హైదరాబాదు, ఫోన్: 23261414, 23224796.
9. కీ॥శే॥ పొన్నపల్లి శర్మగారు, వారి తల్లి, శ్రీ జి. శివాజి గారు, అవధూతేంద్ర సరస్వతి స్వామి మందిరం, కామేపల్లి, ఖమ్మం జిల్లా.
10. శ్రీ చావా నాగేశ్వరరావు గారు, అవధూతేంద్ర సరస్వతి స్వామి ఆశ్రమం, కందులూరు, (ఒంగోలు) ప్రకాశం జిల్లా.
11. శ్రీ శ్రీరాం గారు (శ్రీ రామిరెడ్డి గారు), ఏర్పేడు వారి వాసుదేవానందా ఆశ్రమం, కారంచేడు, చీరాల వద్ద, ప్రకాశం జిల్లా.
12. శ్రీ పసుమర్తి సుబ్రహ్మణ్య శాస్త్రిగారి తల్లి, తండ్రి, విజయవాడ.
13. కీ॥శే॥ జి. హైమవతి గారు, దైతావారి వీధి, డోర్ నెం. 1-8-31, రైలుపేట, బాపట్ల.
14. శ్రీ ధేనువుకొండ కంచివరదరాజు గారు, పంచముఖీ ఆంజనేయస్వామి దేవాలయము, 34 లాయరు పేట, ముంగమూరు రోడ్డు, ఒంగోలు- 523 002 ఫోన్: (08592) 230814.
15. కీ॥శే॥కడప రామదాసు గారు (శ్రీ సుబ్బారెడ్డి గారు) చెన్నూరు, కడప వద్ద.
16. కీ॥శే॥శ్రీ ప్రాతూరి గోపాలకృష్ణ మూర్తిగారు వారి పరివారం.
17. శ్రీ కోటా సుబ్బారావు హైకోర్టు అడ్వకేట్. తల్లి శ్రీమతి అన్నపూర్ణమ్మ, మేనమామ, తాతగారు. నరసరావుపేట.
18. కీ॥శే॥ శ్రీ కృష్ణారావు హైదరాబాద్ బస్తీ సికింద్రాబాదు.

11-6-75న బ్రహ్మీభూతులైన శ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వామీజీ ఆత్మ శాంతికై యావదాంధ్ర దేశము నలుమూలల భగన్నామ సంకీర్తన జరుగుచునే యున్నది. శ్రీస్వామీజీని స్మరించుకొనుచు వారికి ఆరాధానాంజలి సమర్పించుట మన కర్తవ్యం. వీటిని పఠించుకొనుచు ఎల్లరూ కృతకృత్యులు కాగలరని కోరుచున్నాము.

"అవధూత గురుదేవ స్మృతి గీత"

సంగీత శాస్త్ర సుసారమంతయు కూడి మూర్తీభవించిన ముద్దయనగ
నారద ముని మీరి శారదను తొలగించి రాళ్ళను కరగించు రత్నమనగా
భూదేవి సారంబు గోవుగా వచ్చి ఆ కలకంఠ పలుకుల కలసెనేమో ! స్వామీ
వీనుల విందైన వేణుగానరవంబు భవ్య రూపము దాల్చి బరగె ననగా
శ్రీహరినామము చెల్వొందు రూపమున **వాసుదేవ వాసుదేవ**యనుచు వచ్చెననగా
నామ మాధుర్యమంతయు ప్రేమ తోడ అవనిలో అవధూత రూపుతో నవతరించె
స్వామీ... స్వామీ అవధూత గురుదేవ నామమేది పలుకు మొకసారి వాసుదేవయని నేడు
॥ 1 ॥

మధురఫలంబుల మాధుర్య రసమంతయు తోడుగా నొకచోట కూడెనేమో
సకల వాద్య శృతి సారమంతయు కూడి ధరమనోహర రూపుదాల్చెనేమో
కలశాబ్ధిని ఉత్పన్న ఘనమైన అమృతంబు వీనుల విందుగా వీచెనేమో
స్వామీ నీ కంఠ మధుర రసానుభూతి వాక్కుతో చెప్పనెవ్వరికి వశముగాదు
॥ స్వామీ...నేడు ॥ 2

ఆపహాడీ రాగము ఆరోపణము చేసి పరవశత్వంబున పాడు విధము స్వామీ
భీమ పలాసిని నామంబునకు చేర్చి స్వామీ... అవధూత స్వామీ ఉయ్యాల లూగించు
నోపికయును రాగేశ్వరిని అనురాగమున పాడి కంటిధారల మేల్కలుగు రీతి
భూపు రాగమును భోరెత్తి పాడుచు చెవి తుప్పు వదలించు శ్రేష్ఠతయును స్వామీ
మధుర సంగతులచే మాల్కోసును పాడి మరపును చెందించు మధుర రసము
రమణీయ గతులందు రాగమాలిక నెత్తి కర్ణామృతముంచు గానపతి వా స్వామీ
సొంపైన బాణీల యింపైన లయ గూర్చి స్వామీ.. అవధూత స్వామీ
"హృదయము కరగించు మధుర గళము దుఃఖ రసరాగములు పాడి
దొర్లచేయు మధుర హరినామగానము మరువగలమే స్వామీ
॥ స్వామీ...నేడు ॥ 3

శంభోయనుచు మీరు శంకరు పిలువంగ "ఆ" యనిపలికెనా నతడు స్వామీ
శ్రీ హరేయని మీరు చేయెత్తి పిలిచిన విష్ణుదేవుడు మిమ్మువెంట గొనెనా స్వామీ

కృష్ణాయనుచు మీరు కేకలేయగ కృష్ణుడు ఆహ్వానమంపెనా ఆదరమునా
వాసుదేవయని పరవశంబున పల్కపరమాత్మ తను చేరపలికెనయ్యా స్వామీ
వారి ఆహ్వానమున పోయినారా స్వామీ ఎవ్వరికి చెప్పకయె స్వామి, ఏలచనిరి
మరల దర్శన భాగ్యంబు మాకు లేదా స్వామీ... !! ॥ స్వామీ...నేడు ॥ 4

స్వామీ మీ మధుర వాక్ స్పర్శలేక ఈ దూర శ్రవణం బెంత తూలిపోయె
మీ మధుర శృతి మిలనంబులేమిచే హార్మోనియం బెంత అర్తిచెందె స్వామీ
మీ గానమందలి మేలైన లయ లేక వాయిద్యములు చాలవంతనొందె!
పావనంబైన మీ పాద బంధము లేక చిరు గజ్జలెంతో చీకు చెందె స్వామీ
గంభీరమైన మీ కాయంబు లేక యీ రమ్య వేదిక కాంతి రహితమయ్యె
చేతనా చేతనంబులు చింత నొందె వేగ విరహంబు పోగొట్టవెడలి రావా స్వామీ
॥ స్వామీ...నేడు ॥ 5

తుంబుర నారదుల తూల పందెములోన వెన్నుని కరగింప వెడలి నారా
బ్రహ్మదేవుని మహాపండిత గోష్ఠిలో హరినామమును పాడ బరగినారా
నట రాజ విభునకు నాట్యభంగిమముల తీరును చూపించ చేరినారా
గౌరాంగు గూడి అఖండ నామ ప్రతిష్ఠను చేయ ఒకవేళ చనిరాస్వామీ
మురళి గానములోన మోహన సంగతులు శ్రీకృష్ణునకు చెప్పచేరినారా
ఆ హరేర్నామమందును ఐక్యమగుచు స్వామీ వాసుదేవ స్వరూపమై బరగినారా
॥ స్వామీ...నేడు ॥ 6

భక్త వత్సల భగవాన్ కీ జై జైయని స్వామీ, అంత మాత్రమైన ఇప్పుడనరె స్వామీ
మధుర భంగిమముల మై మరపించు నీదు నృత్యము స్వామీ నేడు లేదే
హరి చేర నార్తితో నావేదన గల నీకంటి ధారలు నేడు కనగరావే
సకల శాస్త్రముల సారము నామమే "భోజనే శయనే యానే రణే నిష్ఠీవనే వనే
హరి నిత్యక్షరం నాస్తి మరణేసమ్ నరాధమః" అని చెప్పు కంటిధారలు నేడు కనగ రావే
సకల శాస్త్రముల సారము నామమే, నామమేయను నీదు వేదవాక్యము నేడు వినమే
నీదు మంగళ హారతులు నేడు లేవే, భవ్య హనుమాను చాలీసా పాడవేల
అంత్య హరినామ శ్లోకములు పాడవేల, నీదు సంస్మృతి మదిలో నిలచి పోయె
॥ స్వామీ...నేడు ॥ 7

కోదండ రాముడు కోర సాకేత సప్తాహము చేయగా చనిరె స్వామీ
అరుణా చలేశ్వరుండడుగ, తొం[illegible]లోన పయనమైతి రా స్వామి భజన చేయ
ఏడుకొండల స్వామి వేడగా వైకుంఠపుర కీర్తనము చేయ పోయినారా స్వామీ

స్వామి మము వీడి ఒంటిగ చనిరదేల కరుణతో వినిపింపుము అచ్చటి గానరవము
శంభో యనెడు మీ శంఖారవముచే దిక్కులు భోరున బిక్కటిల్లె
వాసుదేవాయని పలుకు మీ ధ్వనికి ఇల పాప భాండములు వ్రక్కలయ్యె
మీ విఝృంభిత నామ నినదంబుచే కలి భీకరగుండె భీతి చెందె స్వామీ...
స్వామీ మీ నామభేరీ ప్రచండరవము ప్రబల పాషండపురముల పగులగొట్టె
॥ స్వామీ...నేడు ॥ 8

సంకీర్తన పరులు సావధానముగా నుండవలెనని హెచ్చరికచేయంగ స్వామీ
నామమునకు దగు నీమము తప్పక పాటింపవలెనని పలుకు స్వామీ...
ఈర్ష్య అసూయ ఉద్రేక భావంబులు విడువంగ వలెనని నుడువు స్వామీ
ఆత్మోద్ధరణకు శ్రీ హరినామ కీర్తన, పరులకు కాదని మరల పలుకు
అహము అన్నిటికంటె అవగుణమనియు వినయము శిరోభూషణమని స్వామీ
అంతరాత్మ స్వరూప మాఅంతరంగమునందు వసియించి బోధించుము అనవరతము
॥ స్వామీ...నేడు ॥ 9

స్వామీ మీ హరినామ పరవశంబును చూడ చైతన్య రూపము స్పష్టమయ్యె
స్వామీ మీ గాన మాధుర్యమందున మాకు సూర సంకీర్తనలు స్మృతుల్ చెందె,
స్వామీ మీ నృత్యంబు సరస భంగిమముల చూడ మీరా తన్మయత్వంబు ప్రకటమయ్యె
స్వామీ మీ నామ నిష్ఠను చూడ గోస్వామి తులసీదాసు గోచరించె
స్వామీ మీ గానమదేమో గాని, స్వాముల మొదలు పామర జనులు వరకు
ధరణి హరి నామ భజన లోలుల నొనర్చె స్వామీ..... స్వామీ
॥ స్వామీ...నేడు ॥ 10

స్వామీ నీ భిక్షైన నామ కీర్తన యందు గాఢాభిమానము కలుగునట్లు
అనయము వీనుడుల్ మననంబు చేయుచును వినయ విభూషల మెలగునట్లు
సంసారము రోసి సత్ కార్యములయందు జీవన యాత్రను చేయునట్లు
పలుకు వారితో హరి నామ కీర్తన పరమ భాగ్యమని, మైత్రి సలుపునట్లు
ఆర్తితో నామ సంకీర్తన చేయుచు తన్మయత్వంబున తనరు నట్లు
నీ నామ సుధ నెప్పుడు ప్రీతి ద్రావుచు మరి విరివిగా ప్రజలు గాఫించునట్లు
విషయ వాంఛలు మనమున వీడునట్లు శ్వాశ శ్వాశను నామము పలుకునట్లు
జీవితాంతమునందు నిన్ను చేరునట్లు, శిష్యులకు కృపతోడ నాశీస్సులిడగ
సద్గురు శ్రీఅవధూత స్వామీ ఏదీ పలుకు మొకసారి వాసుదేవయని నేడు
॥ స్వామీ...నేడు ॥ 11

ఆరాధనాంజలి

నీవు గతించినావనిన నిక్కము మాకది రూఢి వార్తగా
భావములందు దోచకొాక భంగిని దోషపు మాటవోలె మా
భావములందు దోచి నిజ వార్త నెఱుంగగ జూచుచుండగా
జీవములేని "ఫోను" లిక చెప్పెను వేయి "నిజమ్ము" నమ్ముడీ ॥1॥

ఎందరు లేరు స్వాము లెవ రేనియు నీవలె జీవితంబు గో
విందుని పాదపద్మముల వేడుకనర్పణ జేసినా రె? నీ
చందము వేరుగాదె? గత జన్మలో జేసిన పుణ్యరాశి ఈ
చందమునొంది భక్తిని ప్రణాళిక బోధన జేసినారే స్వామీ ॥2॥

నీవొక పుణ్యమూర్తివి కనీసము నిన్నొక సారి జూచినన్
ఏవియొ భక్తి బీజము లనేకముగా మొలకెత్తుగాదె? మా
భావము నిల్పి నీదయిన పాటను నొక్కక్షణంబు విన్న మా
హృదయము భక్తియందు పరిప్లావితమై విలసిల్లు సుమ్మికన్ ॥3॥

పోయిన మిమ్ములన్ మరచి పోవుద మన్నను మామనంబులన్
బాయక మీదు రూపము శుభావహమై గనిపించుచుండు, మీ
కాయము పోయెగాని కల కాలము గాలిలో "రామనామమే"
వేయి విధాల మాకు వినిపించును, శ్రీ అవధూత చంద్రమా ! ॥4॥

నీమముతోడ జీవితము నేర్పుగ ద్రిప్పి నిరంతరంబు శ్రీ
రాముని నామమున్ మనసు రంజిల్ల గాన మొనర్చుచుండి ఆ
నామము మాదు నాలుకల నాట్య మొనర్పగ జేసినట్టి శ్రీ
స్వామీ! సరస్వతీ! ఎటుల సైతుము నీదు వియోగ దుఃఖమున్ ॥5॥

చెప్పక పోయినావు గద? చెప్పిన నీ వెనువెంట నందరున్
"తప్పక వత్తు" రంచు బరితాపము నొంది వచింపలేదా? నీ
చెప్పిన చొప్పునన్ పనులు జేయక నీకు శ్రమంబు నిచ్చుచున్
తప్పుడుదారి త్రొక్కు, దురి తాత్ముల మైతిమా? మేము నీకిదే
చెప్పుచునుంటి మయ్య క్షమ జేయుము మే మొనరించు దోషముల్
యిప్పుడైన నీ వెచటి కేగితివో? వచియింప రాదొకో ॥6॥

నిక్కము జెప్పినావు కడు నేర్పుతో మానవ వృత్తి ధర్మముల్
పెక్కిటి, దాచినా వొకటి, ప్రేమతో దానిని గూడ జేప్పుమీ

ఎక్కడ నుండి వచ్చితివా? ఎక్కడి కేగితివో రవంత, ఈ
చిక్కు సడల్చి మా కెఱుక జేయుము నీదు రహస్య యానమున్ ॥7॥

అందరి నొక్క రీతిగను నట్టి విశాల భావదృష్టియే
సుందరమైన సంపదది జూడగ నిన్ను వరించినందునన్
అందరి మానసాబ్జముల కొక్కడవై వెలుగొందినావు
ఎట్లుందుము నిన్ను వీడి కరుణోదధి స్వామి సరస్వతీంద్రమా ॥8॥

లడ్డులతోడ మాకు రఘురాముని నామము మ్రింగబెట్టుచున్
"సొద్దు"ను వేసి మా పయిని, జూపగ దారిని ముందు పోతివా?
బిడ్డలమీద నీకు గల ప్రేమ యపారము మమ్ముగూడ నీ
యొద్దున జేర్చి కొమ్ము కరుణోదధి స్వామి సరస్వతీంద్రమా! ॥9॥

ఏమని చెప్పకొందుమిక నెట్టుల దీరును మాదువంత నీ
మోమునుగాంచు భాగ్యమిక పోయెను నేటి దినంబుతోడ నీ
నామము జేసికొనుచు దినంబును జీవిత యాత్ర సేయగా
నోమితి మంతెచాలు, కరుణోదధి స్వామి సరస్వతీంద్రమా ॥10॥

"నా" యనువారు లేక రఘునాధుని నాధునిగా వరించి ఆ
ప్యాయత తోడ నామము నహర్నిశముల్ జపియించి కీర్తనా
ధ్యాయము తోడ జీవితము సొంతము జేయవె? ఆత్మరూపివై
శ్రీయుత! నీవు మా హృదయ సీమలలో నివసింపుమీ యికన్ ॥11॥

హత్తుకొనంగ భక్తి యఖిలాంధ్ర మహీస్థలి యందెగాక యా
ఉత్తర దక్షిణాగ్రముల నొప్పుగ ప్రాగ్దిశ పశ్చిమాన ముం
చెత్తవె? భారతంబున విరజిమ్ముచు నామప్రభావ మెల్లెడన్
హత్తుకొనంగ జేసితివి అబ్బురమైన విశేష భక్తితోన్ ॥12॥

ప్రేమామృతంబుతో నామామృతంబును మరి మరి త్రాగించు మాతృమూర్తి ।
కరుణా స్వరంబుతో కన్నీటి ధారతో భక్తి కల్గించెడి పావనుండు ॥
రాగాల మార్పుతో త్యాగాల మహిమతో పులకరింపంగ జేయు పుణ్యతముండు।
అడుగుల మోపుతో కడగంటి చూపుతో మోదవార్నిధిలోన ముంచు ఘనుడు॥
మధుర గానంబుతో మృదుల నృత్యంబుతో పరవశంబొనరించు భక్తవరుడు ।
సరసంబు బోధతో అరుదైన నడతతో వైరాగ్యమొదలించు భాగ్యశాలి ॥
చరణముల చెంత కూర్చున్న శాంతినిచ్చి జ్ఞానవంతుల చేయు సుజ్ఞానమూర్తి ।
అట్టి శ్రీఅవధూతేంద్ర యతివరుండు సతతము కలిగించు గాత విశాల దృష్టి మాకు ॥

వాసుదేవ! వాసుదేవ!! వాసుదేవ!!!

శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ


శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ
శ్రీరామ జయరామ జయజయ రామ



ప॥ ప॥ పూజ్య శ్రీశ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వామిజీ

జ॥ 28-11-1914 ని॥11-06-1975

రామ లక్ష్మణ జానకీ జై బోలో హనుమాన్ కీ



స్వామివారి సంకీర్తనలు సీడీల రూపములో
రూపొందించినారు. కావలసినవారు
ఈ చిరునామాలో సంప్రదించగలరు.

కె. చంద్రశేఖర్, ప్లాట్ నెం.40, గాయత్రీనగర్,
మైత్రీవనం వెనుక, ఎస్.ఆర్.నగర్ (పోస్ట్), అమీర్‌పేట్,
హైదరాబాద్ - 500038. (ఆం.ప్ర.)
ఫోన్: 040-23735008, సెల్: 94913 98408

Bhandari Arts 'N' Printers: 99634 80837